# కరీంనగర్ సూర్య



పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

శనివారం 13 జనవరి 2024 | 14పేజీలు


## సూర్య దినపత్రిక క్యాలండర్ ఆవిష్కరణ

సూర్య వేములవాడ



(వివరాలు 2లో)




# స్మార్ట్ సిటీ పనుల్లో అవినీతి నిజమేనా...?

- నిధుల దుర్వినియోగంపై ఆరోపణలు
- స్వపక్షం, ప్రతి పక్షాలనుండి సవాళ్ళను ఎదురుకుంటున్న పాలకవర్గం
- జరుగుతున్న పరిణామాలపై అధికారుల అంతర్మథనం
- నిజ నిర్ధారణకు ప్రభుత్వం సిద్ధమైందా..?

సూర్య కరీంనగర్ ప్రతినిధి

స్మార్ట్ సిటీ పనుల్లో అవినీతి జరిగాయని గత కొద్ది రోజులుగా కరీంనగర్లో విస్తృత చర్చ జరుగుతుంది. గత ప్రభుత్వం హయాంలో కేంద్ర ప్రభుత్వం నిధుల ద్వారా జరుగుతున్న స్మార్ట్ సిటీ పనులలో అవినీతి జరిగాయని స్వపక్షం నుండి, ప్రతిపక్షాల నుండి పాలకవర్గం ఆరోపణలు ఎదుర్కొంటుంది. కొంతకాలంగా స్థానిక నాయకులు కార్పొరేషన్‌లో జరిగిన అవినీతిపై బహిరంగనే ఆరోపణలు చేస్తున్నారు. ఒక మెట్టు ముందుకెళ్ళి ఆధారాలతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తామని కొందరు నాయకులు బహిరంగంగానే చెబుతున్నారు. స్మార్ట్ సిటీ పనుల్లో అధిక వ్యాయలతో పనులను నిర్వహించారని ఆరోపిస్తున్నారు. ఆరోపణలలో ఎంత వరకు నిజం ఉన్నది తెలియాల్సి ఉంది. స్మార్ట్ సిటీ పనులపై ప్రభుత్వం విచారణకు సిద్ధమైందా అన్న ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. ఇదిలా ఉంటే జరుగుతున్న పరిణామాలతో అధికారులు తమలో తాము అంతర్మథనం చేసుకుంటున్నారని ఆరోపిస్తున్నారు.

# ఇంటింట పిండి వంటలు

- విశేష ఔషదాలు.. పుష్కలంగా ప్రోటీన్లు..
- పిండి వంటలకు ప్రత్యేకం సంక్రాంతి పండగ..

సూర్య కాల్వ శ్రీరాంపూర్



తెలంగాణ రాష్టంలోనే సంక్రాంతి పండగంటేనే ఇళ్లన్నీ రకరకాల రుషికరమైన పదార్థాలు, నోరూరించే పిండి వంటలతో నిండిపోతాయి.పేద, ధనిక తేడా లేకుండా తెలంగాణలో ఈ పండగ వేళ సకినాలు, గారెలు, అరిసెలు, లాడులు, మురుకులు ఇలా.. రకరకాల పిండివంట లతో తెలుగు లోగిళ్లు తియ్యదనాలు పంచుతాయి. పైగా ఇవన్నీ బలవర్దకాలే. పండగ సమయంలో వాడే రేగుపండ్లు, గుమ్మడికాయ, నువ్వులు, బెల్లం, అవుపాలు, దంపుడు బియ్యం వంటి పదార్థాల్లో విశేష ఔషదగుణాలు కలిగిన ప్రత్యేక వంటలకు సంక్రాంతి పండుగ ప్రత్యేకం.

(మిగతా 2లో)



## అతి త్వరలో

# సీఐటీడీ విస్తరణ కేంద్రం ప్రారంభం

- కరీంనగర్ ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్
- సీఐటీడీ విస్తరణ కేంద్రాన్ని సందర్శించిన బండి

సూర్య కరీంనగర్ ప్రతినిధి



కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం కరీంనగర్‌లో సీఐటీడీ విస్తరణ కేంద్ర ఏర్పాటు కోసం రూ.20 కోట్ల 40 లక్షలను వెచ్చించిందని.. భవన నిర్మాణం పూర్తి కావడంతోపాటు అన్ని సదుపాయాలను సమకూర్చిందని అతి త్వరలోనే తరగతులు ప్రారంభం కానున్నాయని కరీంనగర్ ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ తెలిపారు. కరీంనగర్‌లోని ఉజ్వల పార్క్ సమీపంలోని పాత శాతవాహన యూనివర్శిటీ క్యాంపస్ స్థలంలో ఏర్పాటు చేసిన (మిగతా 2లో)



## స్వామి వివేకానంద

# జీవిత చరిత్ర స్ఫూర్తిదాయకం

- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

సూర్య పెద్దపల్లి ప్రతినిధి

నేటి తరం యువతకు స్వామి వివేకానంద జీవిత చరిత్ర స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జిల్లా యువజన, క్రీడా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ యువజన దినోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి, స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భారత దేశ ఖ్యాతిని, సంప్రదాయాలను ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద అని, ఆయన జీవిత చరిత్ర ఆధారంగా చేసుకుని నేటి యువత రాబోవు తరాలకు ఆదర్శంగా నిలవాలని తెలిపారు. అనంతరం జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా జిల్లా యువజన, క్రీడా శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన ఉపన్యాస, వ్యాసరచన పోటీలలో ప్రతిభ (మిగతా 2లో)



# ఇంటింటా.. పిండివంటలు..!

**కొత్తబియ్యంతో సకినాలు..**

కొత్తగా చేతికొచ్చిన బియ్యాన్ని మూడు గంటలపాటు నీటిలో నానబెట్టిన తర్వాత ఆరబోస్తారు. మరయంత్రంలో పట్టించిన పిండిలో వాము, జీలకర్ర, తెల్లనువ్వులు, తగినంత ఉప్పు కలిపి ముద్దగా చేసి సకినాలు తయారు చేసి, అరబెడతారు. ఆ తర్వాత నూనెలో వేయిస్తారు.

**ఉపయోగాలు..** వాము, జీలకర్ర వేడిని, అదే సమ యంలో జీర్ణశక్తిని కలిగిస్తాయి. చలికాలంలో వచ్చే పండగ కాబట్టి శరీరంలోని ఉష్ణోగ్రతలను సమతుల్యం చేయడానికి వాము, జీలకర్రను వినియోగిస్తారు నువ్వులు మంచి పోషరాహారం శరీర దృఢత్వానికి, నరాల బలానికి దోహదపడతాయి.

**నోరూరించే అరిసెలు..**

బియ్యాన్ని సాయంత్రం నీటిలో నాన్న పోసి పిండి పట్టిస్తారు. తగినంత బెల్లాన్ని పానకం పట్టించి అందులో బియ్యపు పిండిని, యాలకుల పొడి, నువ్వులు కలిపి ముద్దగా చేసి బిల్లలుగా పత్తి వేడి నూనెలో కాలుస్తారు. ఎఉపయోగాలు.. బియ్యపు పిండి మంచి పోషకాహారం అందులో వేసిన బెల్లంతో ఐరన్ లభిస్తుంది. నువ్వులతో ప్రొటీన్లు సమకూరుతాయి. కొందరు ఆరిసెలపై గసగసా లను వేస్తారు. బెల్లంతో వేడిచేస్తే గసగసాలతో చలువ చేస్తుందని ఇలా చేస్తారు.

**చేగోడీలు (మురుకులు)..**

మినప పిండి లేదా చనగపిండి, పల్లీలు, నువ్వులు, వాము, తగినంత ఉప్పు, కారం కలిపి కారప్పూస కంటే కాస్త పెద్దగా పోసి నూనెలో వేయిస్తారు. అవి చూసేందుకు అందంగా కూడా కనిపిస్తాయి. వీటిని ఎక్కువ మంది తినడానికి ఇష్టపడతారు. ఎమినప పిండి లేదా శనగ ఉపయోగాలు.. నువ్వులతో ప్రొటీన్లు అందుతాయి. మినప పిండి బలవర్ధక ఆహారం, శనగపిండి మంచి పోషకాహారం. అందులోనూ ప్రొటీన్లు ఉంటాయి. శరీరానికి కావాల్సిన విట మిన్లు వీటి ద్వారా లభిస్తాయి.

**గారెలు..**

కొత్తగా వచ్చిన వరి బియ్యాన్ని పిండిగా చేసి అందులో పల్లీలు, శనగపప్పు, నువ్వులు, కరివేపాకు, తగినంత ఉప్పుకారం కలిపి బిళ్లలుగా తయారు చేసి, వేడి నూనెలో కాలుస్తారు. ఇవి తినడానికి కరకరలాడుతుంటాయి. ఎఉపయోగాలు.. కొత్త బియ్యపు పిండిలో మంచి పోషకా హారం ఉంటుంది. పల్లీలు ప్రొటీన్లను అందిస్తాయి. నువ్వులు. ప్రొటీన్లు, దృఢత్వాన్ని కలిగిస్తాయి. కరివేపాకు విటమిన్ 'ఏ' ను అందిస్తుంది. కంటి చూపు, తల నెరవకుండా చేస్తుంది.

**గుమ్మడికాయ...**

సంక్రాంతి రోజున వినియోగించే గుమ్మడి కాయలో శరీరానికి మేలు చేసే గుణాలు ఎన్నో ఉన్నాయి. ఇది శరీరానికి మంచిది. ప్రొస్టేట్ గ్రంథివాపుతో బాధపడే వారికి ఉప శమనం కలిగిస్తుంది. 100 గ్రాముల గుమ్మడిలో 92.6 శాతం తేమ, 48.4 శాతం కొవ్వు ,31 శాతం ప్రొటీన్లు ఉంటాయి. దీని లోని క్రిమిసంహారక గుణాలతో కడుపులోని నులిపురుగులు. పడిపోతాయి. గుమ్మడి మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. పూర్వం మన పెద్దలు చిన్న పెద్ద ధనికా పేద తేడా లేకుండా అందరూ ప్రొటీన్ లభించే పిండి వంటలు ప్రతి ఇంటిలో చేసుకునే విధంగా ఆనవాయితీనీ తీసుకోరావడం ఎంతో సంతోషదాయకం. తెలంగాణ రాష్ట్రాల్లో సంక్రాంతి పండుగ అంటేనే పిండివంటలకు ఎంతో ప్రత్యేకం.

## రామగుండం బి-స్టేషన్ ను సందర్శించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:**



రామగుండం బి-థర్మల్ పవర్ స్టేషన్ ను శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు రామగుండం ప్రాంతం మంచెస్టర్ ఆఫ్ ఇండియాగా పేరు గడించిందని, కాలక్రమేపి ఇక్కడి పరిశ్రమలు మూతపడడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నిజాం కాలంలోనే రామగుండం లో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభమైందని, పదేళ్ల క్రితం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో మంత్రి శ్రీధర్ బాబు, దివంగత నేత వెంకటస్వామి కొత్తగా రెండు యూనిట్లు ఇక్కడ ప్రారంభించేందుకు ప్రభుత్వాన్ని ఒప్పించడం జరిగిందని గుర్తు చేశారు. దాదాపు 10 ఏళ్ల పాటు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం, ఆ పార్టీ నేత కేసిఆర్, అప్పటి స్థానిక ప్రజా ప్రతినిధులు రామగుండం ప్రాంతాన్ని బొందల గడ్డగా మార్చాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ ప్రకృతి ప్రసాదించిన అన్ని రకాలుగా వనరులు పుష్కలంగా ఉన్నప్పటికీ గత ప్రభుత్వం రామగుండంలో పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేయకుండా యాదాద్రిలో వారి స్వార్థం కోసం పవర్ ప్రాజెక్ట్ కట్టడం జరిగిందని ఆరోపించారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతో కూడ జెన్ కో ప్రాజెక్టు ఆగిపోయిందని, రాబోయే రోజుల్లో ఇక్కడ జెన్ కో పవర్ ప్రాజెక్టు ఏర్పాటుకు పూర్తిస్థాయిలో కృషి చేయడం జరుగుతుందని వివరించారు. అలాగే రామగుండం నియోజకవర్గం ప్రజలు తన పై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా నూతన పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేసి నియోజకవర్గ ప్రజల్లో వెలుగులు నింపుతానని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చెప్పుకొచ్చారు.

## ఐకెపి సెంటర్ లో అవకతవకలపై అధికారుల విచారణ

**సూర్య రాయికల్**



రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో గత వ్టేసవిలో కొనుగోలు చేసిన వరి ధాన్యంలో ఐకెపి సెంటర్ నిర్వాహకులు అవకతవకలక్ను పాల్పడ్డట్లు వచ్చిన ఆరోపణల పై సంబంధిత అధికారులు శుక్రవారం విచారణ చేపట్టారు.అల్లిపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో రైతుల నుంచి లిఖితపూర్వకంగా 122 మంది రైతుల నుండి ఫిర్యాదులు స్వీకరించినట్లు అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంబు డ్స్ మెన్ కృష్ణారెడ్డి,జిల్లా విజిలెన్స్ అధికారి చిన్నయ్య,విజిలెన్స్ అసిస్టెంట్ మేనేజర్ దేవేందర్ రెడ్డి,జిల్లా ప్రాజెక్టు మేనేజర్ మల్లేశం, అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ కళ్యాణ్ చక్రవర్తి, అల్లిపూర్ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పతంగుల దుకాణాలలో అటవీశాఖ అధికారుల తనిఖీ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జిల్లా కేంద్రంలోని పలు పతంగుల విక్రయ షాపులలో అటవీ శాఖ సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. జిల్లా అటవీ శాఖ అధికారి బి వెంకటేశ్వరరావు ఆదేశాలతో, ప్రాణాంతకమైన చైనా మాంజాను కట్టడి చేయాలనే ప్రభుత్వ ఆదేశాలతో టవర్ సర్కిల్ ప్రాంతంలోని పలు షాపులలో ఫారెస్ట్ సిబ్బంది విస్తృతంగా సోదాలు చేశారు. చైనా మాంజా దారాన్ని వినియోగించడం వల్ల పక్షులతోపాటు మనుషుల ప్రాణాలకు ప్రమాదం ఉందని పండుగ సమయంలో పతంగులు ఎగురవేయాలనే ఉత్సాహవంతులు ఎవరు దీనిని వినియోగించ రాదని సిబ్బంది పలు సూచనలు చేశారు. సోదాలలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ హమీద్, బీట్ ఆఫీసర్లు ఫిరోజ్, నవీన్ పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ ప్రయాణంలో జాగ్రత్త

**- అనుమానస్పద వ్యక్తులతో జాగ్రత్త**

**- చిగురు మామిడి ఎస్ ఐ బి రాజేష్‌లి**

**సూర్య చిగురు మామిడి....**



సంక్రాంతి పండుగకు ప్రయాణము చేసే ప్రయాణికులు ఆర్టీసీ బస్సులలో గాని ప్రైవేటు వాహనాలలో గాని ప్రయాణము చేసే ముందు అన్ని విధాలుగా జాగ్రత్తలతో ప్రయాణించాలని అనుమానము ఉన్న వ్యక్తులతో జాగ్రత్తలు పాటించాలని, సంక్రాతి పండుగ సెలవులను పురస్కరించుకొని సొంత ప్రాంతాలకు బంధువుల ఇండ్లకు విహార యాత్రలకు వెళ్లే వారు దగ్గరలోని పోలీస్ స్టేషన్లకు సమాచారం ఇచ్చి ఊరెళ్ళాలని . ఈ సందర్భంగా పోలీసుల సలహాలు సూచనలు తప్పకుండా పాటించి దొంగతనాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు వెండి ఆభరణాలు డబ్బులు బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోవాలని సెలవుల్లో బయటికి వెళుతున్నప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండే తాళం సెక్యూరిటీ అలారం మోషన్ సెన్సర్ను ఏర్పాటు చేసుకోండం మంచిదని తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి స్థానిక పోలీస్టేషన్ లో సమాచారం ఇవ్వాలని అన్నారు. ఇంట్లో స్వీయ రక్షణ సీసీ కెమెరాలను అమర్చుకోవాలి ఆన్ లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్ లో మీ ఇంటి పరిసరాలను లైవ్/ ప్రత్యేక్షంగా చూసుకొవచ్చు సెక్యూరిటీ సర్వేలైన్స్ కు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామన్నారు. మీ గ్రామం పట్టణం కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలని డయల్ 100కు కాల్ చేయలని అన్నారు.

## సూర్య దినపత్రిక క్యాలండర్ ఆవిష్కరణ

**సూర్య వేములవాడ**

సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ప్రభుత్వ విప్, శాసన సభ్యుడు ఆది శ్రీనివాస్ శుక్రవారం ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పట్ల పాత్రికేయులు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి పత్రికలు వారధి అన్నారు. కార్యక్ర మంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అతి త్వరలో సీఐటీడీ విస్తరణ కేంద్రం ప్రారంభం

(మొదటి పేజి తరువాయి)

సీఐటీడీ విస్తరణ కేంద్రాన్ని కరీంనగర్ ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ శుక్రవారం సందర్శించారు. కేంద్రం నిర్వాహకులతో కలిసి భవన నిర్మాణాన్ని, తరగతి గదులను, కొత్తగా సమకూర్చిన కంప్యూటర్లు, ఫర్నీచర్ ను పరిశీలించారు. వర్క్ షాప్ గదులను సందర్శించారు. అధికారులతో సమావేశమై ఎప్పుడు అడ్మిషన్లు ఎప్పటి నుండి స్టార్ట్ చేస్తున్నారని, ఏయే కోర్సులను ప్రవేశపెడుతున్నారనే అంశంపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిగ్రీ, ఇంజనీర్, డిప్లొమా, ఐటీఐ విద్యార్థులు ఉపాధి, ఉద్యోగాలకు అవసరమైన కోర్సులను త్వరలో ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఆయా కోర్సుల ద్వారా నైపుణ్యత సాధించి ఉద్యోగాల్లో చేరవచ్చన్నారు. ఆయా కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు అనేక సంస్థలు ప్లేస్ మెంట్ కల్పించే అవకాశాలున్నాయన్నారు.

## స్వామి వివేకానంద జీవిత చరిత్ర స్ఫూర్తిదాయకం

(మొదటి పేజి తరువాయి)

కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు మెమోంటోలను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారి సురేష్, నేషనల్ యూత్ అవార్డు గ్రహీతలు కొండా రవి, ఈదునూరి శంకర్, జిల్లా అధికారులు, యువత, విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## టీచర్స్ ప్రీమియం లీగ్ ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**03 సూర్య రాజన్న సిరిసిల్ల.**



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మంకు రాజయ్య స్మరకార్థం నిర్వహించిన టీచర్స్ ప్రీమియం లీగ్ సీజన్ 3 క్రికెట్ టోర్నమెంట్ ను ప్రభుత్వ విప్ ,వేములవాడఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంకు రాజయ్య సేవల్ని గుర్తు చేశారు.ఆయన ఒక గొప్ప విద్యావేత్తగా విద్యార్థులకు ఎంతో జ్ఞానన్నీ బోధించారని అన్నారు. దురదృష్టవశాత్తు కరోనా వారిని కబళించి మన మధ్య నుంచి దూరం అయ్యారని అన్నారు.ఆయన సేవలను గుర్తుంచుకొని నేడు ప్రభుత్వ ఉపాధ్యాయులు క్రికెట్ పోటీలను నిర్వహించుకోవడం అభినందనీయం అన్నారు. ఉపాధ్యాయులు తమ రోజువారి విధులతో అలసిపోయి నేడు ఆట విడుపుగా క్రికెట్ టోర్నమెంట్ పెట్టుకోవడం సంతోషం అన్నారు.క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులకు ప్రేక్షకులకు ప్రజలకు ముందస్తు సంక్రాంతి శు భాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు అండగా ఉంటుందని తమ దృష్టికి మీరు తెచ్చిన సమస్యలను తప్పకుండా



పరిష్కరిస్తామని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను ఉన్నత స్థాయిలో ఉంచడానికి తమ వంతుగా కష్టపడతారని అన్నారు.త్వరలోనే మెగా డీఎస్సీ వేయడం జరుగుతుందన్నారు.

## పల్లెలు దేశానికి పట్టు కొమ్మలు

**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య వేములవాడ**



దేశానికి పల్లెలు పట్టుకొమ్మలని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనస భ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు.శు క్రవారం శత్రాజ్ పల్లి గ్రామంలో క్రీడా పోటీలను ప్రారంభించారు. అనంతరం వెంకటంపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనం, అంబేద్కర్ భవన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు పటిష్టంగా ఉన్నప్పుడే రాష్ట్రాలు,దేశాలు అభివృద్ధి పథంలో దూసుకెళ్తాయని అన్నారు.. గ్రామ పంచాయతీ కార్యాలయలు సంక్షేమ పథకాలు అమలుకు, ప్రభుత్వానికి ప్రజలు మధ్యలో వారిదిగా ఉంటాయి అని అన్నారు. తన ఎన్నికల్లో తన గెలుపుకు సహకరించిన గ్రామ ప్రజానీకానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల్లో చెప్పినట్టుగానే ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షల పెంచడం జరిగిందని గుర్తు చేశారు. మిగతా గ్యారంటీలను వంద రోజుల్లో తప్పకుండా అమలు చేస్తామని అన్నారు. ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని తూచా తప్పకుండా అమలు చేస్తామన్నారు.

# తీగలగుట్టపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జ్ అభివృద్ధికి
# ఎంపీ బండి సంజయ్ కేంద్ర ప్రభుత్వ నిధులు తెచ్చమనడం పూర్తిగా అబద్ధం
## - మేయర్ యాదగిరి సునీల్ రావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



రైల్వే ఓవర్ బ్రిడ్జ్ అభివృద్ధి లో కేంద్ర ప్రభుత్వం స్వంత నిధులు నయా పైసా లేదని... 155 కోట్లలో తెలంగాణ రాష్ట్ర వాటా 28 కోట్లు ఉందని... మగిలిన 126 కోట్లు సెంట్రల్ రోడ్డు ఇన్ ఫ్రా స్ట్రక్చర్ ఫండ్ నుండి కేటాయించారని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు స్పష్టం చేశారు. కరీంనగర్ లో శుక్రవారం రోజు ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ రైల్వే ఓవర్ బ్రిడ్జ్ ని కేంద్ర ప్రభుత్వం నిధులతో అభివృద్ధి చేస్తున్నామని చేసిన అసత్య వాఖ్యలను తీవ్రంగా ఖండించారు. రైల్వే ఓవర్ బ్రిడ్జ్ అభివృద్ధి పై బండి సంజయ్ చేసిన వాఖ్యలు పూర్తిగా అబద్ధమని...నిజాలు మాట్లాడాలని అయ్యారు. రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం చేస్తున్న 155 కోట్ల రూపాయల నిధుల్లో స్వంతంగా కేంద్ర ప్రభుత్వంది నయా పైసా లేదని స్పష్టం చేశారు. తీగలగుట్టపల్లి ప్రాంతాన్ని అప్పటి ఎంపిగా పని చేసిన వినోద్ కుమార్, మంత్రిగా పని చేసిన గంగుల కమలాకర్ లు కరీంనగర్ నగరపాలక సంస్థ లో కలపకపోతే రైల్వే నిబంధనల ప్రకారం రైల్వే ఓవర్ బ్రిడ్జ్ వచ్చేది కాదని కుండ బద్దలు కొట్టారు. వారిద్దరి కృషి వల్ల, నగరపాలక సంస్థ లో విలీనం చేయడం ద్వారా రైల్వే ఓవర్ బ్రిడ్జ్ సాంక్షన్ అయిందని స్పష్టం చేశారు. ప్రత్యేక నిబంధనల ప్రకారం రైల్వే ఓవర్ బ్రిడ్జ్ సాధించి తెలంగాణ రాష్ట్రం నుండి 28 కోట్లు వాటా కూడ కేటాయించి బ్రిడ్జ్ నిర్మాణం చేస్తే.... అభివృద్ధి అంటే తెలియని బండి సంజయ్ ఇలా తప్పుడు ప్రచారం చేయడం శోచనీయమన్నారు. అభివృద్ధి అంటే చిత్తశుద్ధి లేని సంజయ్ రాష్ట్ర ప్రభుత్వం వాటా నయా పైసా లేదని అబద్దాలు చెప్పడం విడ్డూరం అన్నారు. పెట్రోల్ డిజీల్ సెస్ పన్ను నిధులను రాష్ట్రానికి రాకుండ కేంద్ర ప్రభుత్వం అభివృద్ధిని అడ్డుకుని ప్రగల్బాలు పలకుతున్నారని ధ్వజమెత్తారు. పార్లమెంటు ఎన్నికలు వస్తున్నాయని.... ఓవర్ బ్రిడ్జ్ కు నిధులు తెచ్చామని ఏదో డ్రామాలు ప్లే చేయడం దుర్మార్గం అన్నారు. బండి సంజయ్ చేసిన అబద్ధపు వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.మా నాయకులు కేటీఆర్ ను ఏదో చేస్తామని అనుచిత వాఖ్యాలు చేయడం సరి కదన్నారు. కేంద్రం లో ప్రస్తుతం మీ ప్రభుత్వమే అధికారంలొ ఉందని... మీ ప్రభుత్వం ఉన్నా లేనట్లు మాట్లాడటం ప్రజలు ఎవరు హర్షించరని నిప్పులు చెరిగారు. ఈ మీడియా సమావేశంలో బీఆర్ఎస్ కార్పోరేటర్లు గందె మాదవి మహేష్, గంట కళ్యాణీ శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, ఐలేందర్ యాదవ్, గుగ్గిళ్ల జయ శ్రీ శ్రీనివాస్, కంసాల శ్రీనివాస్, ఎదుల్ల రాజశేఖర్, తోట రాములు, జంగిలి సాగర్, నాంపల్లి శ్రీనివాస్, నక్క పద్మ కృష్ణ, వంగల శ్రీదేవి పవన్, ఆకుల నర్మద నర్సయ్య, పిట్టల వినోద శ్రీనివాస్, లెక్కల స్వప్న వేణు, కోల మాలతి సంపత్, బీఆర్ఎస్ నాయకులు కొంపెల్లి శ్రీనివాస్, అనీల్, హామీద్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానందకు నివాళులు అర్పించిన కంసాల శ్రీనివాస్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



స్వామి వివేకానంద జయంతి సందర్భంగా పూలమాలతో రాష్ట్ర ప్లానింగ్ కమిటీ చైర్మన్ టిఎవైఎస్, కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్ నివాళు లు అర్పించినారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశం యొక్క అత్యంత ప్రసిద్ధ ఆధ్యాత్మిక నాయకులు, దేశ భక్తుడు, మాటలతో మంత్రముగ్దులను చెయ్యగలిగే గొప్ప వక్త అని అన్నారు.బ్రతికింది కేవలం 39 సంవత్సరాలే కానీ మరొక 1000 సంవత్సరాలు గడిచిన కూడా చెరిగిపోని ముద్ర ను స్వామి వివేకానంద వేశారని తెలిపారు. వివేకానందుని జయంతిని జనవరి 12 నేషనల్ యూత్ రోజు గా భారతదేశ భావిస్తున్నదంటే యువకులలో ఎంతో స్ఫూర్తి నింపిన ఆ మహానుభావుని మరువకపోవడమే ననీ తెలిపారు.

## స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



తిమ్మాపూర్ మండలంలోని మన్నెం పల్లి గ్రామంలో ఈరోజు స్వామి వివేకానంద 161 వ జయంతి సంధ్భంగా గ్రామం లోని ఆయన విగ్రానికి గ్రామ సర్పంచ్ మేడి అంజయ్య, ముఖ్య అతిథులుగా గ్రామ నాయకులు ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్, రావుల శ్రీనివాస్ గౌడ్, కోయ్యెడ శ్రీనివాస్ గౌడ్, రావుల శంకర్ గౌడ్, పొట్ట శ్రీనివాస్ యాదవ్,పలుగొని స్వామి వివేకానంద విగ్రహానికి పూల దండ వెసి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వామి వివేకానంద చేసిన సేవలు మరువలేవని దేశానికి ఎంతో పేరన్న వ్యక్తిని ఆయన యువతకు మంచి మార్గాన్ని అందించడం జరిగిందని అన్నారు .ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కొయ్యడ రవిచంద్ర గౌడ్, కందుకూరి మహేందర్ చారి, సిఆర్పి నాగరాజు, గుంటీ అయోధ్య, , కమెర శ్రీనివాస్, రాయబారం రమేష్ , పాముల గారి రాజు , నాంపల్లి రవి , పాల్గొని స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది, గ్రామంలోని యువకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్స్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్లో గ్రూప్స్1,2,3,4 శిక్షణకు దరఖాస్తులు ఆహ్వాని స్తున్నట్లు కరీంనగర్ జిల్లాబీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ రవి కుమార్ శు క్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి కరీంనగర్, పెద్దప ల్లి, జగి త్యాలజిల్లాలోని నిరుద్యోగులు ఈ నెల 20వరకు ఆన్లైన్ లో %bcstudy-circle.cgg.gov.in% ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. డిగ్రీ ఉత్తీర్ణులు కులం, ఆదాయం, ఆధార్ కార్డు, పాస్ ఫోటోలతో ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సూచించారు. తల్లిదండ్రుల సంవత్సర ఆదాయం రూ.5 లక్షలలోపు ఉండాలన్నారు. మరిన్ని వివరాల కోసం ఫోన్ నెంబర్ : 0878 – 2268686 లో మరియు బీ.సి. స్టడీ సర్కిల్ నూతన భవనము, కరీంన గర్ కార్యాలయం ఆఫీసు వెళ్లల్లో సంప్రదించాలని అయన సూచించారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



అఖిల భారతీయ గ్రాహక్ పంచాయత్ కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్వామి వివేకానంద జయంతి వేడుకలు స్థానిక మార్కెట్ కాంప్లెక్స్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సామజిక కార్యకర్తలు, పుర ప్రముఖులు వివేకానందుని ఆలోచనలను ఆశయాలను నేటి యువత కొనసాగించాలని ఆకాంక్షించారు..ప్రపంచానకి జ్ఞానబిక్ష పెట్టిన చరిత్ర భారత దేశానిదన్నారు. దేశ అవిచ్చిన్నానికి పాల్పడుతున్న సంఘ విద్రోహులను నిర్మూలించాల్సిన భాద్యత యువత పైన ఉందన్నారు. ప్రపంచ హిందూ సమ్మేళనంలో వివేకుని ప్రసంగాలను పలువురు ఈ సందర్భంగా కొనియాడారు.వివేకానందుని స్ఫూర్తి తో గ్రాహక్ పంచాయత్ సభ్యులు వినియోగదరులు ఎదురుకుంటున్న సమస్యలపై స్పందిచి పరిష్కారానికి ప్రయత్నం చేయడం జరుగుతుంది తెలిపారు. వినియోగదారులుఎవరు కూడా మోసపోకుండా ఉండడానికి సమావేశాలు, అవగాహన సదస్సులుఏర్పాటు చేసి చైతన్యం తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నట్టు ఏబి జిపి బాధ్యులు ఈ సందర్భంగా తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఏ బి జి పి బాద్యులు భగవాన్ రెడ్డి, నాగమల్ల సురేష్, దండే శ్రీనివాస్,శ్రీధర్, సురేష్,శ్రవణ్, బన్నీ, అన్వేష్ రెడ్డి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్యారడైజ్ పాఠశాలలో ముగ్గుల పోటీలు

**సూర్య,కరీంనగర్ రూరల్**

స్థానిక రేకుర్తి గ్రామంలోని ప్యారడైజ్ పాఠశాలలో తల్లి కూతుళ్ల సంయుక్త ముగ్గుల పోటీలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల చైర్మన్ డా.ఫి. ఫాతిమారెడ్డి హాజరయ్యారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్టాలలో ఈ సంక్రాంతికి చాలా ప్రాముఖ్యత ఉందని ఇంటి ముందు ముగ్గులు వేసి లక్ష్మి దేవిని ఆహ్వానిస్తారని తెలిపారు. ఈ రంగవల్లులు గ్రామాలలో ఒకలా ఉంటే పట్టణ ప్రాంతాలలోమరోలా ఉంటాయని సాంప్రదాయ ముగ్గులను ప్రోత్సహి%శీ%చాలనే సంకల్పంతో పట్టణాలలో నగరాలలో సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించి బహుమతులు అందచేస్తారని పేర్కొన్నారు, కొన్నివందల రంగవల్లులు ఒకేచోట కొలువు తీరితే చూడటానికి రెండు కళ్ళు చాలవని మరో అద్భుత వాతావరణం ఆవిష్కృతం అవుతుందని, అందులకే మా పాఠశాలలో ముగ్గుల పోటీ నిర్వహించామని తెలిపారు. ఆ తరువాత పాఠశాల పోటీలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు ప్రోత్సాహక బహుమతులు అందచేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వసంత, ఎ. మధు, కె. శ్రీనివాస్ రెడ్డి, ఇంచార్జ్ సంధ్య ఉపాధ్యాయులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.



# యువశక్తితోనే భారత్ సూపర్ పవర్
## - యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఆధునిక ప్రపంచంలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించి జీవితంలో ముందడుగు వేసేలా యువతరాన్ని చైతన్య పరచడమే లక్ష్యంగా జనవరి 12న జాతీయ యువ దినోత్సవం జరుపుకుంటున్నామని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్ పేర్కొన్నారు. "లేవండి, మేల్కోండి,లక్ష్యం చేరేవరకు ఆగకండి" అంటూ దేశ నిర్మాణానికి, ఆర్థిక ప్రగతికి మూల స్తంభాలైన యువతలో శాశ్వతమైన, అనంతమైన శక్తిని మేల్కొల్పేందుకు తన ప్రసంగాల ద్వారా వివేకానందుడు ప్రయత్నం చేశాడన్నారు. ప్రపంచ సగటు యువత 18% పోల్చితే 2030 నాటికి 80.8 కోట్లతో 66% యువశక్తితో భారత్ అత్యధిక యువశక్తి కలిగిన దేశంగా నిలవనుందన్నారు. యువతలో ప్రస్తుతం కొరవడిన వృత్తి నైపుణ్యాలు, సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, అణు,శాస్త్ర సాంకేతిక, అంతరిక్ష రంగాలలో రాణించేలా ప్రోత్సహిస్తే ఉత్పాదకత పెరిగి 2040 నాటికి భారత్ సుస్థిర ఆర్థిక ప్రగతితో అగ్రరాజ్యాల సరసన నిలబడుతుందన్నారు. చైనాతో పోలిస్తే సగటున సంవత్సరానికి 5 లక్షల మంది యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తే అది మన దేశంలో 50 వేలు కూడా లేదన్నారు. అందుకు దేశంలోని నలుమూలల వృత్తి, సాంకేతిక నైపుణ్య శిక్షణ కేంద్రాలు నెలకొల్పాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచ మార్కెటుతో పోటీపడేలా విద్యా విధానాన్ని పునర్వ్యవస్థీకరించాలన్నారు. విద్యలో పరిశోధనలకు, ప్రయోగాలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి జిల్లాకొక స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ని ఏర్పాటు చేస్తానని ప్రకటించడం శుభసూచకన్నారు.

## పారమితలో విజ్ కిడ్ టాలెంట్ అవార్డు టెస్ట్స్

**సూర్య,కరీంనగర్ రూరల్**

స్థానిక పద్మ నగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఈనెల 21 ఉదయం 10 నుండి 11:30 గంటల వరకు విజ్ కిడ్ టాలెంట్ రివార్డు టెస్ట్స్ నిర్వహిస్తున్నట్లు పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్. ఇ. ప్రసాదరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమం విద్యార్థులలో సమగ్ర అభివృద్ధిని , నేర్చుకోవాలనే ఆసక్తిని ఆరోగ్యకరమైన పోటీ స్ఫూర్తిని పెంపొందించడంలో గణనీయంగా దోహదపడతాయని తెలిపారు, విద్యార్థులలో గణితం సైన్స్ ప్రతిభను వెలికి తీసే సదుద్దేశంతో ఈ పరీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మొదటి ఇద్దరు విద్యార్థుల చొప్పున, 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు గల విద్యార్థులకు 2 లక్షల పారితోషికం ఇవ్వబడుతుందని పేర్కొన్నారు. మరింత సమాచారం కోసం 8106292424 నెంబర్ కు కాల్ చేసి సంప్రదించవచ్చని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ పరీక్షలో రాష్ట్రంలోని అన్నీ పాఠశాలల విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా పూర్తి ఉచితంగా పాల్గొనవచ్చని తెలిపారు. రిజిస్ట్రేషన్ మరిన్ని వివరాల కోసం, ఇవ్వబడిన క్యూఆర్ కోడ్ని స్కాన్ చేయగలరని తెలిపారు.

## ప్రాంగణ నియామకాల్లో ఎంపికైన శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



తిమ్మాపూర్ మండలం లో ఉన్న శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఎం.బీ.ఏ 2024 బ్యాచ్ నలుగురు విద్యార్థులు ఇటీవల నిర్వహించిన ఆన్లైన్ ప్రాంగణ నియామకాల్లో హెచ్.డి.ఎఫ్.సి లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ, హైదరాబాద్ కు ఎగ్జిక్యూటివ్ ట్రైనీ ఉద్యోగాలకు ఎంపికైనారని శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి తెలిపారు.విద్యార్థులు విజ్ఞానంతో పాటు సాధన నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్ ప్రదర్శించాలని సూచించారు. ఎంపికైన విద్యార్థులకు వార్షిక వేతనం 4.75 లక్షలు ఉంటుందని కంపెనీ ప్రతినిధి తెలియజేశారు. నియామక ప్రక్రియలో భాగంగా నిర్వహించిన ఆన్లైన్ మూల్యాంకన పరీక్ష, మౌఖిక పరీక్ష మరియు టెక్నికల్ ఇంటర్వ్యూ ఆధారంగా ప్రతిభ చూపిన నలుగురు విద్యార్థులను ఎగ్జిక్యూటివ్ ట్రైనీ గా ఎంపిక చేసుకున్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థులు హెచ్.డి.ఎఫ్.సి లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో ఉద్యోగ నియామకాలకు కట్టుబడి ఉండాలని, వారు చేస్తున్న ఉద్యోగానికి న్యాయం చేకూర్చాలని కోరారు.అంతేకాకుండా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మేనేజ్మెంట్ ప్రతి విషయంలో విద్యార్థిని విద్యార్థులకు సహకరిస్తూ ఉంటుందని అన్నారు.ఇట్టి సందర్భంగా ఎంపికైన విద్యార్థులను శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. వెంకటేశ్వర్లు శుభాకాంక్షలు తెలియజేశారు. సి.డి.సి ఇంఛార్జ్ టి.వినయ్, డిపార్ట్మెంట్ విభాగాధిపతులు,అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

# దేశాభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలి

**- ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



వివేకానంద ఆశయాలకు అనుగుణంగా యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి దేశ అభివృద్ధి లో కీలక భాగస్వామ్యం కావాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ యువతకు పిలుపునిచ్చారు. శుక్రవారం స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి డా. కోరుకంటి రవి కుమార్ అద్వర్యంలో స్వామి వివేకానంద మినీ స్టేడియం లో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద ఆశయాలకు అనుగుణంగా యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి జిల్లా, రాష్ట్ర మరియు దేశానికి అభివృద్ధి పథంలో తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. యువజన సంఘాల నాయకుల కోరిక మేరకు వచ్చే యువజన దినోత్సవ వేడుకల లోపు స్టేడియంలో స్వామి వివేకానంద విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో మొదటి స్థానం వచ్చి రాష్ట్రస్థాయిలో పాల్గొన్న యువ కళాకారులకు సర్టిఫికెట్లు, మెడల్స్ ప్రదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా చైర్ పర్సన్ దావా వసంత సురేష్ , జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ భాస్కర్, మున్సిపల్ కమిషనర్ అనిల్, రాజేశ్వర్, పెట అధ్యక్షుడు పడాల విశ్వప్రసాద్ , పడాల కృష్ణ ప్రసాద్, అజయ్ బాబు, క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు Ch.సుధాకర్, ఎస్.కే.ఎన్.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్, ఎస్ కే ఎన్ ఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నాగభూషణం , యువజన సంఘాల నాయకులు బొడ్డు రాజేష్, విక్రమ్ రెడ్డి, చోలేశ్వర్, విజయ్, జిల్లా యువజన శాఖ సిబ్బంది లోకే రమేష్ కుమార్, విద్యార్థిని విద్యార్థులు, యువకులు, యువజన సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## వివేకానంద యువత కు ఆదర్శవతుడు

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రము లో శుక్రవారం రోజు వివేకానంద సేవ సమితి అధ్వర్యంలో చాలా ఘనంగా వివేకానందుడి జయ ంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వివేకానందుడి విగ్రహానికి పూల మాల వేసి ప్రసంగించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ వివేకానందుడు చాలా గొప్ప మేధావి అని ఆయన యువత కు స్ఫూర్తి ప్రదాత అని అన్నారు. ప్రతి పేదవాడు విద్య అభ్యసించాలి విద్య తోటే పేదరికం ను అరికట్టవచ్చు గా చెప్పరాని గుర్తు చేశారు. చికాగో నగరంలో భారత దేశం గొప్ప తనాన్ని చాటి చెప్పారు అని అన్నారు. ప్రతి యువత వివేకానందుడి అడుగు జాడలో నడుస్తూ ఆయన ఆసయాలను కొనసాగించాలని కోరారు. వివేకానంద సేవ సమితి ఆధ్వర్యం లో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు విద్యార్థులకు భాహుమతలు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్, తహసిల్దార్ రవికాంత్, ఆర్ఐ రవీందర్,స్థానిక సర్పంచ్ ఏలేటి మమత, ఎంపిటిసి రాజేశ్వరీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిలివేరి నారాయణ గౌడ్,మాజీ సర్పంచ్ పిడుగు ప్రభాకర్ రెడ్డి, మాజీ కెడిసిసిబి డైరెక్టర్ మల్లిఖార్జున్ రెడ్డి, ముత్యం రెడ్డి, వివేకానంద సేవ సమితి సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**సూర్య జగిత్యాల టౌన్**



మహిళలు విద్య, ఆరోగ్యం, సాంకేతికంగా, బిజినెస్, రాజకీయంగా ఇలా ప్రతి రంగంలో రాణించాలని అప్పుడే మహిళ సాధికార త సాదించిన వారౌతారని పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ తాటిపర్థి విజయ లక్ష్మి దేవేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం జగిత్యాల పట్టణ మేరు సంఘం ఆధ్వర్యంలో మేరు మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ చేతి వృత్తుల్లో మేరు వృత్తి కూడా ఎంతో ప్రాధాన్యం ఉన్నదని,మేరు కుల వృత్తి వారికి ప్రభుత్వ పరంగా వివిధ పథకాలు అందేలా చూడటం జరుగుతుందని,పట్టణ మేరు సంఘం ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం,మహిళలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొనడం సంతోషం వ్యక్తం చేశారు. రాపర్తి రమాదేవి, రాపర్తి హేమలత, గట్ల మాధవి, రాగిల్లా హేమలత, పోల్కం గంగభావని, పర్యవేక్షణలో ముగ్గుల పోటీలు నిర్వహించారు.మొత్తం 40 మంది మహిళలు పాల్గొన్న ముగ్గుల పోటీలో ముగ్గురు విజేతలకు ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, పాల్గొన్న వారందరికీ ప్రత్యేక బహుమతులు అంద జేశారు. వార్డు కౌన్సెలర్ దాసరి లావణ్య ప్రవీణ్, పట్టణ అధ్యక్షుడు మాడిశెట్టి మల్లేశం, ఉపాధ్యక్షుడు రాగిల్ల నారాయణ, ప్రధాన కార్యదర్శి రాపర్తి గణేష్, సహాయ కార్యదర్శి రాపర్తి రమదేవి,కోశాధికారి మ్యాతరి మహేష్,జిల్లా అధ్యక్షుడు గట్ల రమేష్, మాజీ అధ్యక్షుడు గట్ల. హన్మాండ్లు, సభ్యులు మాడిశెట్టి స్వప్న,వెన్న మహేష్, శ్రీనివాస్ కొక్కు. శ్రీనివాస్, వోదెల గంగాధర్, గట్ల రాదకిషన్, గట్ల. ప్రతాప్, సంగ.శ్రీధర్, రామగిరి శ్రీనివాస్, రాచర్ల. కోటేశ్వర్,కుల సభ్యులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి పేరుతో పొలంలో వరి నాటు వేసిన సర్పంచ్

**సూర్య జగిత్యాల**

రైతు పక్షపాతిగా పేరున్న తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిపై ఉన్న అభిమానాన్ని జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం బతికేపల్లి సర్పంచ్ తాటిపర్తి శోభారాణి పొలంలో వరి నాటు రూపంలో నాటు వేసి చాటుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరుతో స్వయంగా సర్పంచు శోభారాణి శుక్రవారం తన పొలంలో కూలీలతో కలిసి నాటు వేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ రైతు కుటుంబంలో పుట్టిన సి ఎం రేవంత్ రెడ్డికి రైతుల కష్టాలు తెలుసని రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలతో పాటురాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా, ప్రజలు సుభిక్షంగా ఉంచేలా రేవంత్ రెడ్డికి దేవుడి ఆశీస్సులు ఉండాలని వేడుకున్నానని అలాగే సంక్రాంతి పండుగతో అంతా శుభమే జరుగాలని అన్నారు. రైతులకు ఇచ్చిన రుణమాఫీ, రైతు బంధు, ధరణి పోర్టల్ రద్దు తో పాటు 6 గ్యారంటీలు అమలుచేసి రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట సీఎం నిలబెట్టుకుంటారని శోభారాణి ఆశాభావం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి పై అభిమానంతోనే పొలంలో ఆయన పేరుతో నాటు వేసినట్లు శోభారాణి తెలిపారు. గతంలో రాహూల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర కోరుతూ సక్సెస్ కావాలని సర్పంచ్ శోభారాణి పొలంలో వరి నాటు వేసి అభిమానాన్ని చాటుకున్నారు.



## ఓటు హక్కు నమోదును సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య -కోరుట్ల**



ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా స్వీపు నోడల్ అధికారి కె.లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలో మున్సిపల్ ఆధ్వర్యంలో జరిగిన సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోల్ పార్టిసిపేషన్ ప్రోగ్రాం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, జనవరి 1 వరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ఓటు ప్రజాస్వామ్య పరిరక్షణకు పునాది లాంటిదని దీనిని ఈ నెల 22 వరకు అర్హులైన వారు ఓటు హక్కు నమోదు చేసుకోవడానికి అవకాశం ఉందని అన్నారు. నియోజకవర్గ కేంద్రంలో కళాజాత బృందం తమ పాటలతో ఓటరు అవగాహన కార్యక్రమంను నంది చౌరస్తా ,బస్టాండ్ చౌరస్తా వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.రాజేశ్వర్, జిల్లా స్వీప్ కమిటీ సభ్యుడు సిరిసిల్ల శ్రీనివాస్, కళాజాత బృందం నిర్వాహకులు, కళాకారులు రాగుల పరశురాంగౌడ్, బోగె అశోక్, మల్లిక్ తేజ, మహిపాల్ తదితర మహిళా కళాకారులు పాల్గొన్నారు.

## యువతలో చైతన్యం నింపిన స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద

**- జెడ్పి చైర్ పర్సన్ దావా వసంత సురేష్.**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



కెరటం నాకు ఆదర్శం.. లేచి పడుతున్నందుకు కాదు పడిన కూడా లేస్తున్నందుకు అంటూ యువతలో చైతన్యం నింపిన స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద అని జెడ్పి చైర్ పర్సన్ దావ వసంతసురేష్ అన్నారు.జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాట్లాడుతూ స్వామి వివేకానంద అంటే ఒక చైతన్యం,నాడు మన దేశం స్వాతంత్రం కోసం పోరాడిన ఎందరో వీరులకు ఆయన ఆదర్శం, నేడు లక్ష్యం కోసం శ్రమించే యువత గుండెల్లో నిత్యం రగిలే జ్వాల అని అన్నారు. అమెరికాలోని చికాగోలో ఆయన చేసిన ప్రసంగం ఈనాటికీ ప్రకంపనలు సృష్టిస్తూనే ఉంది అందుకే స్వామి వివేకానంద జయంతిని జాతీయ యువజన దినోత్సవంగా నిర్వహించుకుంటారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ పి.డి నరేష్ , జిల్లా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తి ప్రదాత

**సూర్య -కోరుట్ల**

స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తి ప్రదాత , మార్గదర్శి భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దశ దిశల చాటిన చైతన్య మూర్తి అని కోరుట్ల పట్టణ బిజెపి బీజేవైఎం ఏబీవీపీ నాయకులు అన్నారు. శుక్రవారం వివేకానందుని జయంతి సందర్భంగా కల్లూరు రోడ్ లో గల స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వివేకానందుని ఆశయ సాధన కోసం యువత కృషి చేయాలని అన్నారు .ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ ,22వార్డ్ కౌన్సిలర్ మడవేని నరేష్ ,జిల్లా అధికార ప్రతినిధిలు తిరుమల వాసు, కస్తూరి లక్ష్మీ నారాయణ, మాజీ అధ్యక్షులు చిరుమల్ల దనుంజయ్, సీనియర్ నాయకులు జక్కుల జగదీశ్వర్, గుద్దేటి రాజేంద్రర్, ఎర్ర రాజేందర్ , బీజేవైఎం అధ్యక్షులు కళల సాయి చందు ,జిల్లా



కార్యవర్గ సభ్యులు చెట్లపెల్లి సాగర్ ,ఐటీ సెల్ కన్వీనర్ ఇట్యాల నవీన్, ప్రధాన కార్యదర్శి మరిపెల్లి నవీన్, ఉపాధ్యక్షులు ధమ్మా సంతోష్, రాగంశెట్టి సాయి కృష్ణ ,తైదల ప్రశాంత్, వసాల నవీన్ రుద్ర విగ్నేష్, ముల్క ఆంజనేయులు, నారవేని విజయ్, మ్యాకల గణేష్ ,ఆకుల ప్రేమ్ సాయి సల్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

**ఏబీవీపీ ఆధ్వర్యంలో......**

స్వామి వివేకానంద 161 జయంతి సందర్భంగా పట్టణంలోని కల్లూరు రోడ్ లో గల వివేకానంద విగ్రహానికి కరీంనగర్ విభాగ్ ఏబీవీపీ ప్రముఖ అనాల్దాస్ మురళి పాల్గొని విగ్రహానికి పూలమాలతో ఘనంగా సత్కరించి నివాళు లర్పించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి ప్రదాత మార్గదర్శకుడు భారతదేశ ఖ్యాతిని సంస్కృతి సాంప్రదాయాల విలువలను ప్రపంచానికి చెప్పిన మహనీయుడు ఆదర్శవంతుడు స్వామి వివేకానందాన్ని అన్నారు. రోజుకు ఒక్కసారైనా మీతో మీరు మాట్లాడుకోండి లేకపోతే ఒక అద్భుతమైన వ్యక్తితో మాట్లాడే అవకాశాన్ని కోల్పోతారు అనే గొప్ప మాటలు చెప్పినా మహోన్నత వ్యక్తి వివేకానంద అని కొనియాడారు.ప్రతి ఒక్క యువత వివేకానందుని ఆదర్శంగా తీసుకుంటూ దేశ ఔన్నత్యం కోసం పాటుపడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాడవిని సునీల్ పవన్ ,సంజీవ్, మాసం వినయ్ ,రంజిత్ ,మహదేవ్, శివ ,విద్యార్థులు పాల్గొన్నారు.

# అనంతపల్లిలో పర్యటించిన కేంద్ర టెక్స్టైల్ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి అజయ్ గుప్తా...

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండలంలోని అనంతపల్లి గ్రామములో వికసిత్ భారత సంకల్ప యాత్ర లో కేంద్ర టెక్స్టైల్ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి, వికాసిత్ సంకల్పయాత్ర నోడల్ అధికారి అజయ్ గుప్తా పాల్గొన్నారు. అర్హులకు సంతృప్త స్థాయిలో కేంద్ర పథకాల చేరవేతకు వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంకు కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందని కేంద్ర టెక్స్టైల్ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి, వికసిత్ సంకల్ప యాత్ర జిల్లా నోడల్ అధికారి అజయ్ గుప్తా అన్నారు. ప్రతి పథకాన్నీ అర్హతే ప్రామాణికంగా, వివక్షకు తావు లేకుండా సంతృప్త స్థాయిలో అందిస్తోందనీ జిల్లాలోని అర్హులందరూ ప్రభుత్వ పథకాల ఫలాలను పొందాలన్నరు. ఈ సందర్భంగా కేంద్ర టెక్స్టైల్ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి, వికసిత్ సంకల్ప యాత్ర జిల్లా నోడల్ అధికారి అజయ్ గుప్తా మాట్లాడుతూ. యాత్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల కారణంగా ఎంతమందికి ప్రయోజనం కలిగింది.. ఇంకా ఎంత మంది అర్హులు ఉన్నారో తెలుసుకోవడమే ఈ యాత్ర ముఖ్యోద్దేశమన్నారు. జిల్లాలోని మారుమూల ప్రాంతాల చిట్ట చివరి లబ్ధిదారుడికి కేంద్రం అమలు చేస్తున్న పథకాల లబ్ధి చేరేలా అధికారులు కృషి చేయాలన్నారు. వ్యవసాయంలో నానో టెక్నాలజీ కి పెద్ద పీట వేయలన్నారు. నానో యూరియా తో పంట దిగుబడి పెరగడమే కాకుండా , భూమి, వాతావరణం కాలుష్యం కాకుండా చూడవచ్చున్నారు. డ్రోన్ ఆధారిత పిచికారీ తో తక్కువ సమయంలో వేగంగా పంట చీడ లను అరికట్టవచ్చునని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సమర్థ కార్యక్రమం ద్వారా టైలరింగ్, జుకి,



ఎంబ్రాయిడరీ , స్టిచింగ్ లో మహిళలకు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ ఇస్తుందన్నారు. ఉపాధి మార్గాలను చూపుతుందని అన్నారు. వీనిని ఆసక్తి గల మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దేశంలోని ప్రతి కుటుంబం అభివృద్ధి చెందితేనే దేశ అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ గౌతమ్ రెడ్డి, డి ఆర్ డి ఓ నక్క శ్రీనివాస్, టెక్స్టైల్ ఎడి సాగర్, జిల్లా పౌర సరఫరాల అధికారి జితేందర్ రెడ్డి, మిషన్ భగీరథ ఈ ఈ జానకి, డి డబ్ల్యు ఓ లక్ష్మి రాజం , డిపిఆర్ఓ మామిండ్ల దశరథం, జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లి ఖార్జున్, జిల్లా క్రీడల యువజన అధికారి అజ్మీరా రామ్ దాస్ , స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు మార్గదర్శి స్వామి వివేకానంద...

**- బిజెపి మీడియా సెల్ జిల్లా కన్వీనర్ కటకం లోకేష్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



స్వామి వివేకానంద జీవితం యువత కు స్ఫూర్తిదాయకమని, మార్గదర్శనం లాంటి దని బిజెపి మీడియా జిల్లాకన్వీనర్ కటకం లోకేష్ అన్నారు. శుక్రవారం కరీంనగర్లోని స్థానిక 22వ డివిజన్ బుట్టి రాజా రామ్ కాలనీ, సుభాష్ నగర్ లో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి కటకం లోకేష్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి మాట్లాడారు. భారత దేశంలోనే అతి ముఖ్యులు ప్రముఖుల్లోస్వామి వివేకానంద ఒకరిని, ఆయన దేశం కోసం చేసిన సేవలు మరువలేనివ న్నారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరిలో చైతన్యం నింపడానికి స్వామి వివేకానంద చేసిన కృషి వెలకట్టలేనిదన్నారు. యువతలో స్ఫూర్తినింపడానికి స్వామి వివేకానంద చేపట్టిన అనేక కార్యక్రమాలు నేటి యువతరానికి ఎంతో మేలు చేసేవన్నారు . అందుకే స్వామి వివేకానంద జన్మదినోత్సవం 12వ తేదీని జాతీయ యువజన దినోత్సవం గా జరుపుకుంటున్నామని ఆయన ఈ సంద ర్భంగా తెలిపారు. ఇట్టి కార్యక్రమంలోరామటంకి అవినాష్, జక్కుల నిఖిల్, సింహాచలం ప్రణయ్ కుమార్, కాంపెల్లి సందీప్, గడ్డం సందీప్, రామగిరి పవన్ కుమార్, సుధమల్ల నాగరాజు ,మంగ వంశీ, శివ, కనుకట్ల ప్రశాంత్, మహేష్, సాయికుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు...

## బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**సూర్య పెద్దపల్లి**



స్వామి వివేకానంద జయంతి నీ పెద్దపల్లి బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు కావేటి రాజగోపాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు రక్తదానం చేశారు అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ స్వామి వివేకానంద రెడ్డి తరం యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని అన్నారు స్వామి వివేకానంద, 19వ శతా బ్దపు భారతీయ తత్వవేత్త, ఆధ్యా త్మిక నాయకుడు, గొప్ప ఆలోచనా పరుడు, వక్త, కవి, యువతకు మార్గనిర్దేశకుడు. యువ తలో నిక్షిప్తమై ఉన్న నిగూఢమైన శక్తిని ఉదాత్తమైన ఆదర్శాల వైపు మళ్లించడం ద్వారా సమాజంలో గొప్ప పరివర్తన తీసుకు రావచ్చని ఆయన నమ్మారు. వ్యక్తిత్వ నిర్మాణం, నైతిక సమగ్రత, బలమైన ఆత్మవిశ్వాసం వంటివి యువత అభివృద్ధికి అవసరం అని ఆధునిక విద్య, ఆధ్యాత్మిక జ్ఞానాల చక్కటి సమ్మేళనాన్ని పెంపొందించు కోవాలని ఆయన యువతను ప్రోత్సహించారు. బలమే జీవనం.. బలహీనతయే మరణం... అని చాటి చెప్పిన మహనీయుడు వివేకానందుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్ పట్టణ అధ్యక్షుడు కావేటి రాజగోపాల్ తంగేడ రాజేశ్వరరావు కారుకురి సుధాకర్ శివంగారి సతీష్ గుడ్ల సతీష్ పెంజర్ల రాకేష్ ,కుక్క వంశీ అభి ఘనబోయిన నవీన్ మధుకర్ శివ శ్రీకాంత్ పలువురు పాల్గొన్నారు.

## చందయ్యపల్లెలో నేడు ముగ్గుల పోటీలు

**సూర్య జగిత్యాల**

సంక్రాంతి పండుగ సందర్భంగా బుగ్గారం మండలం చందయ్యపల్లెలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్న%శీ% కిషన్ రెడ్డి తెలిపారు. గ్రామ పంచాయతీ ఆవరణంలో ఉదయం 10 గంటలకు నిర్వహించే ముగ్గుల పోటిలలొ మొదటి ,రెండవ,మూడవ బహుమతులు అందజేస్తామన్నారు. ముఖ్య అతిథులుగా బుగ్గారం ఎస్సై సందీప్, బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్, జగిత్యాల సూర్య గ్లోబల్ స్కూల్ డైరెక్టర్ బోయినిపెల్లి శ్రీధర్ రావులుబహుమతులు ప్రధానం చేస్తారని కిషన్ రెడ్డి తెలిపారు.

## భారత కీర్తిని ప్రపంచానికి తెలియజేసిన యువస్ఫూర్తి వివేకనంద

**-రక్తదానం చేసిన ఏబివిపి కార్యకర్తలు**

**సూర్య పెద్దపల్లి**



ప్రపంచ మహాసభలో వివేకానందుడు చేసిన ప్రససంగం చరిత్రలో నిలిచిపోయిందని, ఆయన ప్రసంగంతో విశ్వమంతా భారత కీర్తి వ్యాప్తి చెందినదని, అప్పటి నుండి ఇప్పటివరకు యావత్ జాతి గర్వంగా తలెత్తుకునేలా చేసిన ఘనత వివేకనందకు దక్కిందని %ూదీవూ% పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ అన్నారు. శుక్రవారం స్వామి వివేకానంద 161వ జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాని శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బండి రాజశేఖర్ మాట్లాడుతూ, 19వ శతాబ్దపు భారతీయ తత్వవేత్త, ఆధ్యాత్మిక నాయకుడు, గొప్ప ఆలోచనాపరుడు, వక్త, కవి, యువతకు మార్గనిర్దేశకుడని కొనియాడారు. ప్రపంచ పునరుత్పాదకతకు యువతను చోదకశక్తిగా ఆయన భావించారని తెలిపారు.. యువతలో నిక్షిప్తమై ఉన్న నిగూఢమైన శక్తిని ఉదాత్తమైన ఆదర్శాల వైపు మళ్లించడం ద్వారా సమాజంలో గొప్ప పరివర్తన తీసుకురావచ్చని నమ్మిన దేశభక్తుడని వివరించారు. వ్యక్తిత్వ నిర్మాణం, నైతిక సమగ్రత, బలమైన ఆత్మవిశ్వాసం వంటివి యువత అభివృద్ధికి అవసరమనే విషయాన్ని బలంగా ప్రచారం చేసిన దార్శనికుడన్నారు. ఆధునిక విద్య, ఆధ్యాత్మిక జ్ఞానాల చక్కటి సమ్మేళనాన్ని పెంపొందించు కోవాలని యువతను ప్రోత్సహించారని అభిప్రాయపడ్డారు. విద్యావ్యవస్థ జ్ఞానాన్ని అందించడంతోపాటూ సామాజిక బాధ్యతనూ, స్వావలంబననూ పెంపొందించాలని వాదించిన ధీశాలిగా అభివర్ణించారు. వివేకానందను ఆదర్శంగా తీసుకొని దేశంకోసం పని చేయాలని బండి రాజశేఖర్ అన్నారు. అంతకుముందు గాయత్రి జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ సురేష్ వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగచంద్ర, అజయ్, విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసురి ప్రవీణ్, జిల్లా ఎస్ఎఫ్డి కన్వీనర్ విష్ణుభక్తుల రిషి, నగర కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు సిద్దు, విష్ణు, సాయి, మధుకర్, శ్యామ్, రాకేష్ పాల్గొన్నారు.

## కరీంనగర్ రూరల్ మండల యువజన విభాగం అధ్యక్షునిగా మహమ్మద్ షానవాజ్ నియామకం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్ గ్రామానికి చెందిన మహమ్మద్ షానవాజ్ ను కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ రూరల్ మండలం యువజన విభాగం అధ్యక్షునిగా నియమించినట్లు యూత్ కాంగ్రెస్ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పడాల రాహుల్, కరీంనగర్ అసెంబ్లీ యువజన విభాగం అధ్యక్షులు అబ్దుల్ రహమాన్ గారు ఉత్తర్వులు జారీ చేశారు.షానవాజ్ మాట్లాడుతు మండలం లో పార్టీ బలోపేతానికి, స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీని గెలిపించడానికి కృషి చేస్తా అని, తన నియామకానికి సహకరించిన బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి, మానకొండూర్ ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణకు,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డికి, కరీంనగర్అసెంబ్లీ ఇంచార్జ్ పురముల శ్రీనివాస్ కి, టీపీసీసీ అధికార ప్రతినిధి రోహిత్ రావుకి, నగర అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డికి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పడాల రాహుల్ కి, యూత్ కాంగ్రెస్ కరీంనగర్ అసెంబ్లీ అధ్యక్షులు అబ్దుల్ రహమాన్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి దినోత్సవం వేడుకలు

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శు క్రవారం రోజున స్వామి వివేకానంద 161వ జయంతి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి ప్రిన్సిపాల్ అధ్యాపకులతో కలిసి పూలమాల వేశారు. ఈ సందర్భ ంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ ఎం. సంజీవ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు, యువత స్వామి వివేకానంద జీవితంను ఆదర్శంగా తీసుకొని చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, మన సంస్కృతి సాంప్రదాయాలను విలువనిస్తూ, తమ జీవితం లక్ష్యం వైపు అడుగులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి. తిరుపతి, అధ్యాపకులు ఇందూర, ప్రమోద్ కుమార్, జైపాల్ రెడ్డి, జయశీల, బాలకృష్ణారెడ్డి, నర్సయ్య, అనిల్ కుమార్, సుమన్, భాస్కర్, ప్రవీణ్ కుమార్, దిక్షిత, ఆఫీసు సిబ్బంది బాబూమియా, మొ%శీ%డయ్య, రాజేశ్వరి, వాలంటీర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**సూర్య మేడిపల్లి**



మండలంలోని కొండాపూర్ గ్రామంలో శుక్రవారం రోజు స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఆ గ్రామ సర్పంచ్ ద్యావనపెల్లి అభిలాష ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అభిలాష్ మాట్లాడుతూ స్వామి వివేకానంద మన భారత దేశ ప్రతిభను, క్యాతిని ప్రపంచ నలుమూలల చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అని అభివర్ణించాడు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మ్యాకల రాజు,గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎస్ డీ ఇసాక్,గ్రామ వార్డు మెంబర్లు,యువకులు,ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి గా శేఖర్.

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా మానవ హక్కుల కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి గా చేకూట శేఖర్ ను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు ఎనుగందుల వెంకటేష్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.మానవ హక్కుల రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మొగుళ్ళ చంద్ర శేఖర్ ఆదేశాల మేరకు శేఖర్ ను జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియమించినట్లు వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా మానవ హక్కుల కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ మాట్లాడుతూ తన నియామకానికి సహరించిన జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## కవితల రూపంలో ఉదయించే సూర్యుడు అలిశెట్టి

**సూర్య జగిత్యాల టౌన్**



సూర్యుడు ప్రతిరోజు అస్తమిస్తున్నప్పటికీ ఈ అక్షర సూర్యుడు అలిశెట్టి మాత్రం ప్రతిరోజు వారి కవితల రూపంలో ఉదయిస్తూనే ఉంటాడని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా బోగ శ్రావణి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో శుక్రవారం కవి, చిత్రకారుడు, ఫోటోగ్రాఫర్ గా చివరి క్షణాల వరకు సమాజం కోసం తండ్లాడిన ప్రజా కళాకారుడు అలిశెట్టి ప్రభాకర్ జయంతి వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అక్షర సూర్యుడు అలిశెట్టి ప్రభాకర్ సమాజంలో ఉన్న అంశాలను తను పదాలుగా మలుచుకుని కవితలు సృష్టించిన ఒక గొప్ప బావ కవి ఛాయాచిత్రకారుడు అన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షులు వీరభత్తిని అనిల్ కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు, సిరికొండ రాజన్న, జగిత్యాల రూరల్ మండలాధ్యక్షుడు నలువాల తిరుపతి, గాదాసు రాజేందర్, పట్టణ మహిళా మోర్చా నాయకురాలు జగిత్యాల పట్టణ ఫోటోగ్రాఫర్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అధ్యక్షుల నియామకం

**సూర్య శంకరపట్నం**



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక లు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మానకొ ండూర్ నియోజకవర్గ శంకరప ట్నం మండలం ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షు డు శుక్రవారం నియమించినట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్ మాదిగ ఒక ప్రకటనలో తెలిపారు. శంకరపట్నం లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గా కనుకుంట్ల శ్రీనివాస్ మాదిగ ను అధికార ప్రతినిధిగా కోడూరు మహేష్ మాదిగ ప్రధాన కార్యదర్శిగా ఏమునూరు నాగరాజు మాదిగ ఉపాధ్యక్షులుగా కనకం కళ్యాణ్ మాదిగ అరె పెల్లి తిరుపతి మాదిగ సిరిసిల్ల ఆంజనేయులు మాదిగ సహాయ కార్యదర్శిగా ఆడెపు శంకర్ మాదిగ నియమించినట్లు పేర్కొన్నారు. వీరికి బెజ్జంకి అనిల్ మండల కమిటీ కి అధ్యక్షులకు నియామక పత్రాలను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఆడెపు నరసయ్య మాదిగ, పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుంది

**- నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్రావు**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



క్రీడలతో శారీరక మానసిక ఆరోగ్యం మెరుగుపడుతోందని నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు అన్నారు.శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ మైదానంలో లో మదీనా యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కేటీఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి విశిష్ట అతిథులుగా కొండూరి రవీందర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేదిక మీద ఉన్న పెద్దలందరికీ, క్రికెట్ క్రీడాకారులకు మరి క్రికెట్ అభిమానులకు స్వామి వివేకానందునీ జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. స్టార్ మదీనా యూత్ వెల్ఫేర్ సొసైటీ గత 5 సంవత్సరాలుగా సిరిసిల్ల లో క్రికెట్ టోర్నమెంట్ లు నిర్వహిస్తూ క్రికెట్ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని కొనియాడారు. తమ నాయకుడు కేటీఆర్ పేరు మీద క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నందుకు క్రికెట్ అభిమానుల తరపున, బిఆర్ఎస్ పార్టీ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామన్నారు. పట్టుదలతో నైపుణ్యంతో ఆడి గెలుపు కోసం ప్రయత్నించాలని క్రీడాకారులను ప్రోత్సహించారు.ప్రతి సంవత్సరం సంక్రాంతి సెలవులలో ఇలాంటి టోర్నమెంట్ నిర్వహించడం చూస్తుంటే తన చిన్నతనం గుర్తుకొస్తుందని ఆయన వెల్లడించారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,స్థానిక శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు సహకారంతో సకల సదుపాయాలతో స్థానిక 23వ వార్డులో మినీ స్టేడియం ఏర్పాటు చేసుకొని వాలీబాల్ అకాడమీ కూడ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని గుర్తు చేశారు. సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో దాదాపు రెండున్నర కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని, త్వరలోనే పనులన్నీ పురపాలక సంఘం ఆధ్వర్యంలో పూర్తిచేసేలా చర్యలు చేపడుతూ అవసరమైతే మరిన్ని నిధులు కూడ కేటాయిస్తూ అధునాతన క్రీడా మైదానంగా తీర్చిదిద్దేలా కృషి చేస్తామని అన్నారు.క్రీడా టోర్నమెంట్లకు చేతనైన సహాయ సహకారాలు అందిస్తున్న టిఆర్ఎస్ నాయకులను ఈ సందర్భంగా కొండూరి రవీందర్రావు అభినందించారు.అనంతరం టాస్ వేసి కేటీఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీమతి జిందం కళ చక్రపాణి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, సిరిసిల్ల శాఖ అధ్యక్షులు జిందం చక్రపాణి ,కౌన్సిలర్ గెంట్యాల శ్రీనివాస్, కౌన్సిలర్ లు, కోఆప్షన్ సభ్యులు,ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, క్రీడాకారులు, ప్రజలు పాల్గొన్నారు.




## స్వామి వివేకానంద జయంతి వేడుకలో పాల్గొన్న జువ్వాడి

**సూర్య, మెట్ పల్లి టౌన్:**



పట్టణంలోనీ స్వామి వివేకానంద జయంతి సందర్భంగా కొత్త బస్టాండ్ సమీపంలో గల వివేకానంద విగ్రహానికి పూలమాల వేసినా కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద యువతకు ఆదర్శప్రాయుడు అని అన్నారు, యువత వివేకానంద ఆలోచనలకు అనుగుణంగా సన్మార్గంలో నడిచి, క్రమశిక్షణ కలిగిన యువకులుగా ఎదిగి రాష్ట్ర, దేశాభివృద్ధికి తోడ్పడాలని యువతను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టిలింగం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి, తిప్పిరెడ్డి అంజిరెడ్డి ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిరిసిల్ల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తిశ్రద్ధల మధ్య కూడారై ఉత్సవం

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



సిరిసిల్ల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి కూడారై ఉత్సవం అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించారు.పవిత్ర ధనుర్మాస వ్రతంలో భాగంగా ప్రతి ఏటా స్వామివారికి కూడారై ఉత్సవాన్ని నిర్వహిస్తారు. సిరిసిల్ల పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కోడం అమర్నాథ్, శ్రీదేవి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉత్సవంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన వేద పండితులు కూడారై ఉత్సవ విశిష్టతను భక్తులకు తెలియజేశారు. శ్రీ రంగనాథుని పెళ్లి చేసుకోవాలన్న తలంపుతో గోదాదేవి ధనుర్మాస వ్రతాన్ని ఆచరించిందని, అందులో భాగంగా స్వామివారికి 108 గంగాలాల్లో తయారుచేసిన పాయసాన్ని నైవేద్యంగా సమర్పిస్తానని మొక్కుకొందని వేద పండితులు తెలిపారు. తదనంతరం రంగనాథుని వివాహం చేసుకున్న గోదాదేవి ఆయనలో అంతర్లీనమైందని వేద పండితులు వివరించారు. అమ్మవారి మొక్కును తీర్చడానికి శ్రీ రామానుజులు ప్రతి ఏటా ధనుర్మాసంలో శ్రీ గోదారంగనాథ స్వామికి 108 గంగాలాల్లో పాయసాన్ని సమర్పించి కూడారై ఉత్సవాన్ని నిర్వహించారని, అదే పరంపర కొనసాగుతుందని వేద పండితులు భక్తులకు తెలిపారు. శుక్రవారం సిరిసిల్ల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరిగిన కోడారై ఉత్సవంలో దంపతులు పాల్గొని 108 గంగాలాల్లో స్వామివారికి పాయసం నైవేద్యాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆలయ చైర్మన్లు ఉప్పుల విఠల్ రెడ్డి, తీగల శేఖర్ గౌడ్, ఈవో మారుతీ రావు, ఏవోలు ప్రభాకర్, రవీందర్ అర్చకులు కృష్ణమాచారి, రామాచారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే తత్వం ప్రతికవి అలవర్చుకోవాలి

**- జూకంటి జగన్నాథం**

**సూర్య సిరిసిల్ల టౌన్**



ప్రతికవి ఏది రాయాలో,ఏది రాయ కూడదో తెలుసుకోవాల్సిన అవశ్య కత ప్రతి యువ కవి పైన ఉందని అఖిల భారత తెరవే అధ్యక్షులు జూకంటి జగన్నాథం,తెరవే రాష్ట్ర కార్యదర్శి ఆడెపు లక్ష్మణ్ లు అన్నారు.శుక్రవారం సిరిసిల్లలోని గాంధీ చౌక్ లో అక్షర సూర్యుడు అలిశెట్టి ప్రభాకర్ జయంతి, వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం మనం చూస్తున్నటువంటి సామాజిక రుగ్మతల్ని ఆయన తన కవిత్వంలో ఇనుమడింప చేశారని సిటీ లైఫ్ పేరుతో అలిశెట్టి ప్రభాకర్ ఆరేళ్లుగా ధారావాహికం గా పత్రికల్లో మినీ కవితలు వచ్చాయని అన్నారు. రోజుకో వాగ్దానా ల మృత శిశువుని ప్రసవించే ప్రభుత్వానికి మంత్రులే మంత్రసానులంటూ" తన కవిత్వంలో రాజకీయాన్ని ఎండగట్టారని,ఇప్పుడు న్న పరిస్థితుల్లో ప్రతి కవి సమాజంలో జరుగుతున్న అసమానతల్ని ప్రశ్నించడం నేర్చుకోవాలి అన్నారు. అక్షర నక్షత్రం,మంటల జెండాలు,సిటీ లైఫ్,అనే కవితా సంపుటాలు వెలువరించిన అలిశెట్టి ప్రభాక ర్ జయంతి,వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ రచయితల వేదిక,రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మారసం అధ్యక్షులు టి.వి నారాయణ,జిల్లా రచయితల సంఘం ఉపాధ్యక్షు లు బూర దేవానందం,కామారపు శ్రీనివాస్గ,గుండెల్లి వంశీ కుమార్,తిరుపతి లు పాల్గొన్నారు.

## నూతన నియామకం

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం మనువాడ గ్రామానికి చెందిన ఐరెడ్డి రాజ్యలక్ష్మి నీ మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు గా రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత నియమించి నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐరెడ్డి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ,తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ,ప్రభుత్వ విప్ మరియు రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ ,జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత ,బోయినపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి ,జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కుస రవీందర్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి ,జిల్లా కాంగ్రెస్ నాయకులు వరాల నర్సింగంకి ,మనువాడ సర్పంచ్ రామిడి శ్రీనివాస్ ,సింగిల్ విండో చైర్మన్ దుర్గ రెడ్డి , మండల కాంగ్రెస్ నాయకులకు హృదయ పూర్వక ధన్యవాదములు..బోయినపల్లి మండలం లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం, మహిళ కాంగ్రెస్ బలోపేతం కోసం కృషి చేస్తానని తెలియజేస్తున్నాను. కార్యక్రమంలో బోయినపల్లి బోయినపల్లి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బోయిని ఎల్లేష్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎండీ బాబు, యువజన కాంగ్రెస్ చొప్పదండి నియోజకవర్గ ఉపాధ్యక్షులు నిమ్మ వినోద్ రెడ్డి,చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ ఆకుల అజయ్ ,మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ల్యగల దేవయ్య, మండల కాంగ్రెస్ నాయకులు బత్తిని సంపత్, బత్తిని శేఖర్,కర్నె శ్రీకాంత్, కర్నె కొమురయ్య పాల్గొన్నారు.

## సమాచార హక్కు వికాస సమితి జిల్లా కన్వీనర్ గా దయ్యాల రాజశేఖర్

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం తడగొండ గ్రామానికి చెందిన దయ్యాల రాజశేఖర్ సమాచార హక్కు వికాస సమితి జిల్లా కన్వీనర్ గా నియామకం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం ప్రగతి కోసం చట్టబద్ధమైన పాలన కోసం పారదర్శక జవాబుదారితనం అవినీతి అక్రమాలను అరికట్టడం కోసం ప్రజాధనం దుర్వినియోగం అడ్డుకోవడం కోసం ప్రతి పౌరుడు తెలుసుకునే హక్కు ఇతర హక్కులపై చట్టాలపై అవగాహన పొందడం ద్వారా వ్యక్తి వికాసానికి ప్రగతికి మూలం, నాపై నమ్మకంతో జిల్లా కన్వీనర్ గా నియమించిన సమాచార హక్కు వికాస సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వై కృష్ణారెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## పరమార్శ

**సూర్య బోయిన్పల్లి**



బోయిన్ పల్లి మండలంలోని కోరెం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు రోమాల రవీందర్ కుమారుడు రోమాల క్రాంతి కి ఇటీవల ఆపరేషన్ కాగా క్రాంతి నీ ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు.

## డ్రమ్ సీడర్ వరి నాటు ద్వారా అధిక లాభాలు

**- మండల ఏవో శ్రీకాంత్**

**సూర్య ముత్తారం**



ముత్తారం గ్రామంలో డ్రమ్ సీడర్ ద్వారా సాగు అవుతున్న వరి పొలాన్ని సందర్శించిన ఏవో శ్రీకాంత్. డ్రం సీడర్ ద్వారా అధిక లాభాలు ఉంటాయని రైతులకు తెలియజేశారు. ఈ సందర్భంగా రైతులకు కలుపు యాజమాన్య పద్ధతులు నివారించడం గురించి, డ్రం సీడర్ ద్వారా నాటిన వరి 15-20 రోజులలో బిస్పరిబ్లాక్ సోడియం, పైరజో స్యూరాన్ ఇథైల్, ఫెనస్సులమ్, సహెూ లోఫ్ఫాత్ బ్యూటైల్, ట్రైఫామోన్ ం ఇథారి సూరాన వంటి- కలుపు వానసలను పిచికారి చేయడం ద్వారా కలుపును అరికట్ట వచ్చని తెలిపారు. కాండం తొలుచు నివారణకు కార్బాహైడ్రోక్లోరైడ్ 290/17, కోరాంధ్రానిలిప్రోల్ 80%ఎశ్రీ%/ఏసికె ఎకరా పొలానికి నివారించవచ్చని, తెలుపడం జరిగింది. సందర్శనలో రైతులు చింతిరెడ్డి బాపురెడ్డి, శ్రీని వాస్ రెడ్డి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలంలోని నిమ్మపల్లి గ్రామానికి చెందిన విక్కుర్తి సత్తయ్య గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు.శుక్రవారం గౌడ సంఘం,ఫ్రెండ్ యూత్,ప్రజాప్రతినిధుల సహకారంతో మృతుని కుటుంబానికి 35 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కదిరే శ్రీనివాస్,ఉపసర్పంచ్ దొంతరవేణి శ్రీనివాస్ గౌడ్,మాజీ రైతు బంధు సమితి మండల కన్వీనర్ ప్రతాప్ రెడ్డి,నాయకులు భూపతి రెడ్డి,ఫ్రెండ్స్ యూత్ సభ్యులు, గౌడ సంఘ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వివేకానంద జాతీయ యువజన దినోత్సవం

**సూర్య, ఇల్లంతకుంట.**

స్వామి వివేకానంద 161వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వాహంచారు.మామిడి పర్శరాములు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు శుక్రవారం మండల కేంద్రంలోని వివేకానంద విగ్రహానికి పూలమాలు వేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వివేకానంద ఆశయాలు చూపిన మార్గంలో యువత ప్రయాణించాలని, ధర్మ మార్గం, దేశభక్తి వైపు నడుచుకోవాలని, అందరూ సన్మార్గంలో జీవించాలని పలువురు సూచించారు.మండల ప్రముఖ డాక్టర్ జగన్ మోహన్ రావు, సర్పంచ్ భాగ్యలక్ష్మి బాలరాజు,ఎంపిటిసి ఓగ్గు నర్సయ్య యాదవ్,ఏ ఎస్సై మోతిరాం,నార్ల రామకిషన్, ఎగుర్ల శ్రీను మామిడి రాజు, ఎగుర్ల దత్తు,కాసుపాక కిషన్,చిట్టి ప్రదీప్ రెడ్డి,మామిడి తిరుపతి, అంతగి భాస్కర్, బోల్లం ధనుంజయ్ బత్తిని ఆంజనేయులు, నాగసంద్రల సంతోష్, అనంతగిరి వినయ్, మధు, సంతోష్, మామిడి రాజేల్లం, మహేందర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద ఆశ యలను యువత కాపాడాలి

## - నగర మేయర్ వై సునీల్ రావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

యువతకు ఆదర్శప్రాయుడైన స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని శుక్రవారం రోజున జ్యోతి నగర్ లోని శివ థియేటర్ ముందు తెలంగాణ యువజన సమితి కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద కాంస్య విగ్రహానికి కరీంనగర్ నగర మేయర్ వై సునీల్ రావు పూల మాలవేసి అనంతరం జిల్లాలో విశిష్ట సేవలు అందించిన యువతకు యువసేవ పురస్కార్ -2024 అవార్డులను ప్రధాన%శీ% చేయడం జరిగింది అన్నారు.ఈ సందర్భంగా నగర మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ స్వామి వివేకానందుని ఆదర్శాలను ఆశయాలను యువత మరువరాదని కొనియాడారు.యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని



యువత తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని స్వామి వివేకానందుని అడుగుజాడల్లో యువత నడవాలని కోరారు. యువసేవ పురస్కార్ అవార్డు కమిటీ చైర్మన్ చల్ల హరిశంకర్ ,జిల్లా కన్వీనర్ వొడ్నాల రాజు మాట్లాడుతూ మన దేశ సంస్కృతి సాంప్రదాయాలను పలు దిశల వ్యాపింపజేసిన మహా పురుషుడు స్వామి వివేకానందుడు అని అన్నారు. స్వామి వివేకానందుని జయంతి పురస్కరించుకొని వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన వారికి యువసేవ పురస్కార్ , 2024 అవార్డులను ప్రదానం చేయటం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ యువజన సమితి జిల్లా అధ్యక్షులు సత్తినెని శ్రీనివాస్, జిల్లా కన్వీనర్ వొడ్నాల రాజు ,కో కన్వీనర్ లోనే నాగరాజు,యువజన విభాగం ప్రతినిధులు అభిషేక్ గౌడ్ , తోడేంగ హరీష్ యాదవ్ , దానబోయిన మధు,జెల్లోజు శ్రీనివాస్, కార్పొరేటర్లు ,ప్రజా ప్రతినిధులు ,అధికారులు ,యువ సేవ పురస్కార్ అవార్డు గ్రహీతలు, పలు యువజన, స్వచ్ఛంద సంస్థల ,మహిళా సంఘాలు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తంను కలిసిన కోరుట్ల ఎమ్మెల్యే

**సూర్య -కోరుట్ల**



తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఇరిగేషన్ శాఖ మంత్రి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్ శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంలో కోరుట్ల , మెట్ పల్లి పట్టణాల అభివృద్ధికి మంజూరై టెండర్లు కూడా పూర్తయిన రూ. 30 కోట్ల నిధులను యధావిధిగా కొనసాగించాలని కోరారు. కోరుట్ల డిగ్రీ కళాశాలలో %దీ.గాజ% ఫిసికల్ సైన్స్ కోర్స్ ఏర్పాటు చేయాలనీ విజ్ఞపి చేసారు. గత కొద్ది రోజుల క్రితం నియోజకవర్గం లో కురిసిన భారీ వర్షాలకు ధ్వంసమయిన చెరువులు, రోడ్ల మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయాలనీ కోరారు.

మన ఊరు - మన బడి కార్యక్రమ పెండింగ్ నిధులు మంజూరు చేయాలనీ కోరారు.సానుకూలంగా స్పందించిన మంత్రి కోరుట్ల నియోజవర్గ అభివృద్ధికి సహకరిస్తా అని తెలిపారు.

## ఘనంగా జాతీయ యువజన దినోత్సవం

**సూర్య జగిత్యాల**



దేశ ఖ్యాతిని నాలుగు దిశల చాటి చెప్పిన స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం జగిత్యాల పట్టణంలోని 45వ వార్డులో గల స్వామి వివేకానంద విగ్రహానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా. బోగ శ్రావణి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ బోగ శ్రావణి మాట్లాడుతూ భారతదేశంలో ప్రఖ్యాత ప్రసిద్ధిగాంచిన ఆధ్యాత్మిక నాయకులు మన దేశ ఔన్నత్యాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన గొప్ప జ్ఞాని మన స్వామి వివేకానంద వారి జయంతి ఈరోజు ప్రతి సంవత్సరం జనవరి 12వ తేదీన స్వామి వివేకానంద జయంతిని జరుపుకుంటారు. ఇదే రోజున 'జాతీయ యువజన దినోత్సవం'గా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షులు వీరబత్తిని అనిల్ కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆమోదర రాజు, సిరికొండ రాజన్న, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు రెంటం జగదీష్, జిల్లా కోశాధికారి సుంకట దశరధి రెడ్డి, రూరల్ మండల అధ్యక్షులు నలవాల తిరుపతి, అశోక్, ఇట్టినేని రమేష్, గాదాసు రాజేందర్,కొక్కిస సత్యం, పవన్ సింగ్, మామిడాల రాజగోపాల్, మహిళా మోర్చా నాయకురాలు పట్టణ పదాధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**సూర్య, వీణవంక**



మానకొండూరు మండలం వేగురు పల్లి గ్రామానికి చెందిన కొంరె ప్రణయ్ అదే మానేరు వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండానే ట్రాక్టర్ ద్వారా శనివారం వీణవంక మండలంలోని ఎలబాక గ్రామంన వెళ్తుండగా అటు వైపు గస్తికి వెళ్ళిన పోలీసులకు కంటపడడంతో ట్రాక్టర్ డ్రైవర్, యజమాని కొంరె ప్రణయ్ ను విచారించగా ఎలాంటి అనుమతులు లేవని చెప్పడంతో ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ కు తరలించి డ్రైవర్, యజమాని పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బి. వంశీ కృష్ణ శుక్రవారం తెలిపారు. కాగా మండలంలో మానేరు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

## గుల్ల పేటలో ముగ్గుల పోటీ

**సూర్య జగిత్యాల**



జగిత్యాల రూరల్ మండలం గుల్లపేటలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలను శు క్రవారం నిర్వహించారు.ఈ ముగ్గుల పోటి లలో పాల్గొని వేసిన ముగ్గులను అనిత సకేత లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి ఎంపిక చేశారు. మొదటి బహుమతి గంగాధర సోనియా,2వ మోసిన,3వ గాద%శీ% నందిని లు గెలుపొందారు. ప్రైజ్ లను సామాజిక సేవకులు,సీనియర్ అడ్వకేట్ నాగిరెడ్డి మధుసూధన్ రెడ్డి పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కుల తిరుపతి ,మాజీ సర్పంచ్ రాంరెడ్డి, దమ్మ గంగారెడ్డి , శ్రీనివాస్ సార్,ప్రేమలత టీచర్, కరోబార్ అబ్దుల్లా పాల్గొన్నారు..

## అలిశెట్టికి తెలంగాణ రచయితల వేదిక ఘన నివాళి

**సూర్య జగిత్యాల టౌన్**



అక్షర సూరీడు, జగిత్యాల జంగ్ సైరన్ అలిశెట్టి ప్రభాకర్ జయంతి, వర్ధంతి సందర్భంగా శుక్రవారం తెలంగాణా రచయితల వేదిక, జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సదర్భంగా అలిశెట్టి కవితా పటిమను, చిత్రకారుడిగా, కవిగా వారు చేసిన సేవను పలువురు గుర్తు చేసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో తెరవే జిల్లా శాఖ అధ్యక్షులు నాగారం డి. ప్రకాశ్, ప్రధాన కార్యదర్శి కట్టా వేణు తో పాటు కవులు బూర్ల చంద్రశేఖర్, ఐత అనిత, ఉలి, కొప్పుల వెంకటరమణ, గుండేటి గంగాధర్, అలిశెట్టి మదన్, గాలిపెల్లి చోలేశ్వర్, ఎగ్రోజు రాజమౌళి, వోదెల గంగాధర్, ఐత శ్రీనివాస్ మరియు సాహిత్యాభిమానులు పాల్గొన్నారు.

## బి.సి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అలిశెట్టి ప్రభాకర్ జయంతి

**సూర్య జగిత్యాల అర్బన్**



కవి, చిత్రకారుడు, ఫోటోగ్రాఫర్ గా చివరకంటూ సమాజం కోసమే పనిచేసిన ప్రజా కళాకారుడు అలిశెట్టి ప్రభాకర్ జయంతి, వర్ధంతి బి.సి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రభాకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బి.సి సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయ ణ, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అలిశెట్టి ఈశ్వరయ్య, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి సంక్షేమ సంఘం జగిత్యాల నియోజకవర్గం అధ్యక్షులు తిరుపురం రాంచం దర్, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనుమల్ల సంజయ్ సామ్రాట్, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు జాజాల రమేష్, మరియు బి.సి నాయకులు తిరుపురం శ్రవణ్ కుమార్, బీసీ నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు

**సూర్య,కరీంనగర్ రూరల్**



కరీంనగర్ మండల పరిషత్ కార్యాల యంలో మండల పరిషత్ అధ్యక్షులు తిప్పర్తి లక్ష్మయ్య ఆధ్వర్యంలో శుక్రవారం స్వామి వివేకానంద 160 వ జయం తి వేడుకలు ఘనంగా నిర్వహించారు.స్వామి వివేకా నంద చిత్రపటా నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ నేటి యువతకు ఆయన ఆదర్శమ న్నారు.యువత చేతుల్లోనే దేశభవిష్యత ఆధారపడి ఉంటుందన్నారు. యువతీ, యువకులు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆదర్శవంతంగా నిలుస్తున్నారన్నారు,ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో దివ్యదర్శన రావు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు నారాయ ణ, పర్యవేక్షకులు సంపత్ కుమార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అలిశెట్టికి శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో కవుల ఘన నివాళి

**సూర్య జగిత్యాల టౌన్**



అక్షర సూరీడు , పొట్టి కవితల గట్టి కవి, సిటీలైఫ్ అలిశెట్టి ప్రభాకర్ జయంతి, వర్ధంతి సందర్భంగా శ్రీశ్రీ కళా వేదిక జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు కవి గాలిపెల్లి చోలేశ్వర్ చారి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ స%శీ%దర్భంగా అలిశెట్టి కవితా పటిమను, చిత్రకారుడిగా, ఫోటో గ్రఫర్ గా, కవిగా వారు చేసిన సేవను పలువురు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ కళవేదిక జిల్లా శాఖ గౌరవ సలహాదారులు కట్టా వేణు , ప్రధాన కార్యదర్శి ఎగ్రోజు రాజమౌళి తో పాటు కవులు బూర్ల చంద్రశేఖర్, ఐత అనిత, ఉలి, కొప్పుల వెంకటరమణ, గుండేటి గంగాధర్, అలిశెట్టి మదన్,నాగారం డి. ప్రకాశ్ , ఐత శ్రీనివాస్, సాహిత్యాభిమానులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపైఅవగహన కల్పించడం కోసమె వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

**సూర్య జగిత్యాల**



కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అవగాహన కల్పించడం కోసమే వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహిస్తున్నట్టు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా బోగ శ్రావణి అన్నారు. జగిత్యాల రూరల్ మండలం మోర పెల్లి లో శుక్రవారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములై ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందేలా సహకరించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ మండలాధ్యక్షులు నలువాల తిరుపతి, జిల్లా చేనేత సెల్ కన్వీనర్ కొక్కుల గణేష్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కర్నే నర్సింహారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇట్నేని రమేష్,మధు గ్రామ నాయకులు రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా గోదా రంగనాధుల కళ్యాణ మహోత్సవం

**సూర్య, మెట్ పల్లి టౌన్**



పట్టణంలోని కోదండరామాలయం ఆలయంలో శుక్రవారము గోదా రంగనాదుల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. పురోహితులు రమాకాంత్ చారి బృందం వేదమంత్రాలు తో కళ్యాణం జరిపారు. తిరుప్పావై ధరూర్ మాస మహోత్సవంలో భాగంగా గోదా రంగనాదుల కళ్యాణం జరుపుతామని తెలిపారు. ఈ కళ్యాణానికి మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు దంపతులు మరియు ఆలయ కమిటీ నిర్వాహకులు మహాజన్ నరసింహులు దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సారెస్పీ ఈఈ వెంకటేశ్వర్లు, డి.ఈ అరుణ్ కుమార్, శ్రీనివాస్, ఆర్మూర్ పోచయ్య, సుతారి బుచ్చిరాజము, సుతారి అంజయ్య, పర్మి నరసయ్య, తదితరులు పట్టణ మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద విగ్రహా ఆవిష్కరణ

**సూర్య, మెట్ పల్లి టౌన్**



పట్టణంలోని కొత్త బస్టాండ్ ఇన్ గేట్ వద్ద స్వామి వివేకానంద విగ్రహాన్ని శుక్రవారం ట్రాస్మా ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్ విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ స్వామి వివేకానంద బోధనలు ప్రపంచవ్యాప్తంగా వ్యాపించాయని, ఆయన అడుగుజాడల్లో ఎన్నో దేశాలు నడుస్తున్నాయని తెలిపారు. స్వామి వివేకానంద బోధనలు విద్యార్థులు క్రమశిక్షణతో మెలగడానికి దోహదపడతాయని అన్నారు. కుల,మతలకు వర్గ బేదం లేకుండా వివేకానంద యుగపురుషుడని ఆయన అడుగుజాడల్లోని మనమందరం నడుద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా డిస్టిక్ ప్రెసిడెంట్ రవి కుమార్, పట్టణ ట్రస్మా అధ్యక్షులు దొంతుల రాజకుమార్, ఎంపీపీ మారు సాయి రెడ్డి ,సుఖేందర్ గౌడ్, సెక్రెటరీ చంద్రశేఖర్, కోశాధికారి గంగారెడ్డి, రామారావు,భూష చంద్రశేఖర్,బృగా మహర్షి, చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్, ప్రసాద్ గౌడ్, కృష్ణ ప్రసాద్, వేణుగోపాల్, ప్రదీప్ గౌడ్, నారాయణ, గంగాధర్, రాజ్ కుమార్, జగదీశ్వర్ గౌడ్, ఏలేటి ముత్యం రెడ్డి ,రంజిత్, తోపారపు నాగయ్య, ఆనంద్ రెడ్డి ట్రస్మా సభ్యులు పాల్గొన్నారు.

# క్రిసేంట్ హైస్కూల్లో ముగ్గుల పోటీలు,సంక్రాంతి సంబరాలు.

## -అలరించిన రంగవల్లులు మైమరిపించిన రుచులు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి, ఇప్పలపల్లి క్రిసెంట్ హై స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు రెడ్డి ఫంక్షన్ హాల్ లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ నజీర్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థులు పల్లెటూరి సాంప్రదాయానికి ప్రతిభంబించేలా, జీవన విధానం ఉట్టిపడేలా, వివిధ వేషధారణతో. అబ్బుర పరిచారు . చిన్నారులు వివిధ రకాల పతంగులు ఎగరవేశారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు హరిదాసుల కీర్తనలు గంగిరెద్దుల విన్యాసాలు పిండి వంటల తయారీ వ్యవసాయ పనుల బొమ్మల కొలువులతో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. విద్యార్థులు వేసిన రంగవల్లులు పలువురిని అలరించగా తయారు చేసిన పిండి



వంటల రుచులు మైమరిపించాయి. పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న పోటీదారులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు.విద్యార్థిని యొక్క తల్లిదండ్రులు రకరకాల రంగవల్లికలతో ముగ్గులు వేశారు.ఈ పోటీలలో ప్రథమ కనబరచి మొదటి బహుమతి పొందిన కొలనూరు గ్రామానికి చెందిన మద్దెల కీర్తికి రూ 3 వేల ప్రైజ్ మనీ.రెండవ స్థానంలో నిలిచిన ఓదెల గ్రామానికి చెందిన కల్లెపెల్లి జమున కు రూ 2 వేలు, తారుపల్లి గ్రామానికి సృజన మూడవ స్థానంలో నిలువగా రూ ఒక వెయ్యి ప్రైజ్ మనీ బహుమతులను క్రిసెంట్ పాఠశాల అధినేత సయ్యద్ వజహతుల్ల ఆయాజ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని పిల్లల యొక్క ఇష్టాన్ని అనుసరించి వారిని ప్రోత్సహించాలని, నైతిక విలువలు, సాంప్రదాయాలతో వారిని పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ నజీర్, ఉపాధ్యాయులు బైరి రాజ వీరు, జాఫర్ నాజిమ్, నిహారిక, పద్మజ, మౌనిక, రమాదేవి, మమత, విద్యార్థులు ,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పద్మశాలి సేవా సంఘ భవనంలా అలిశెట్టి ప్రభాకర్ జయంతి, వర్ధంతి,

**సూర్య గొల్లపల్లి**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం పద్మశాలి సేవా సంఘం భవనంలో స్వర్గీయ అలిశెట్టి ప్రభాకర్ జయంతి వర్ధంతి , స్వామి వివెకానంద జయంతి సందర్భంగా శుక్రవారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు చౌటపెల్లి తిరుపతి మాట్లాడుతూ అలిశెట్టి ప్రభాకర్ అభాగ్యుల గొంతుకగా తన కవిత్వాన్ని మలిచిన ప్రజాకవి. ఉమ్మడి పాలనలో సామాన్యులకు జరిగే అన్యాయాలపై ఎంతో కలం పోరాటం చేసిన సృజనాత్మక జీవి అన్నారు. తెలంగాణ శ్రీశ్రీగా పేరొందారని అన్నారు. ఈ కార్యక్రమమ్ లొ ప్రదాన కార్యదర్శి అందె లక్ష్మన్, కోశాదికారి అంకమ్ లింబాద్రి,ఉపాధ్యక్షులు ఎనగందుల శంకర్, గౌరవ అద్యక్షులు గాజెంగి సత్తయ్య,అంకమ్ భూమయ్య,సలహదారులు గుడూరి రాజన్న,యూత్ అద్యక్ష,గౌరవ అద్యక్షులు అంకమ్ రవి,అంకమ్ సురెష్,బట్టల తిరుపతి,అంకమ్ రాజన్న,అంకమ్ అంజయ్య,ఎల్లె కిరణ్,చౌటపెల్లి రమెష్,గుండేటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద 161 వ జయంతి

**సూర్య గొల్లపల్లి**



గొల్లపల్లి మండల కేంద్రంలో స్వామి వివేకానంద ఉత్సవ సమితి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 161 వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆర్ఎస్ఎస్ నాయకులు గుంటుకుల రమేష్ పాల్గొని స్వామి వివేకానంద యువతకు ఆదర్శం అని వివేకానంద స్ఫూర్తి తో ముందుకెళ్లాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి అధ్యక్షులు కట్ట మహేష్ కమిటీ నాయకులు శ్రీకోటి నీలకంఠం చౌ ట పెల్లి రఘునందన్ తాడురి శ్రీనివాస్ కొత్తురి సురేష్ సందీప్ రమేష్ వెంక టేష్ కళ్యాణ్ స్వామి లీడ్ ఇండియా నాయకులు యువజన సంఘాల నాయకులు యువకులు స్వామి వివేకానంద అభిమానులు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## దరఖాస్తులు ఆహ్వానం...

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

తెలంగాణ ప్రభుత్వం కార్మిక, ఉపాధి, శిక్షణ కర్మాగారాల శాఖ క్రింద రిజిస్టర్ అయిన తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) జపాన్, జర్మనీలలో నర్సింగ్ ఉద్యోగాల అవకాశం కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు తెలిపారు. జపాన్ లో నర్సింగ్ ఉద్యోగాల కోసం 22 నుండి 30 సంవత్సరాల వయస్సు గల బిఎస్సి నర్సింగ్, జి.ఎన్.ఎం., ఏ.ఎన్.ఎం. డిప్లమో హోల్డర్లు దరఖాస్తు చేసుకోవాలని, ఎంపికైన వారికి నెలకు లక్షా 50 వేల నుండి ఒక లక్షా 80 వేల వరకు అందించబడు తుందని తెలిపారు.జర్మనీలో నర్సింగ్ అప్రెంటిస్ షిప్ ప్రోగ్రాం కోసం 18 నుండి 28 సంవత్సరాల వయసు ఉండి ఇంటర్మీడియట్ లో 60 శాతం అంతకంటే ఎక్కువ మార్కులు సాధించిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని, ఎంపికైన వారికి శిక్షణ సమయంలో నెలకు ఒక లక్ష స్టైఫెండ్, ఉద్యోగ నియామకం తర్వాత నెలకు మూడు లక్షల జీతం పొందుతారని తెలిపారు.జపనీస్, జర్మన్ భాషలపై రెసిడెన్షియల్ శిక్షణ, అవసరమైన అదనపు వృత్తిపరమైన నైపుణ్యాలు ఎంపికైన అభ్యర్థులకు హైదరాబాదులో అందించబడతాయని, ఆసక్తి, అర్హతలను tomcom.germany@gmail.com కు మేయిల్ చేయాలని, ఇతర వివరాలకు 8919047600, 9573945684, 6302292450 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు తెలిపారు.

## టిటియు క్యాలండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే విజయరామారావు

**సూర్య పెద్దపల్లి**



తెలంగాణ టీచర్స్ యూనియన్(టి టి యు) 2024 నూతన సంవత్సర క్యాలండర్ శుక్రవారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆవిష్కరించారు. ఈసందర్భంగా యూనియన్ నాయకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయ సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు, తదితర సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా స్థాయిలో ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం నిర్వహించి సమస్యలను తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కనుమల్ల రవి కుమార్, ఎండీ మన్సూర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, కరీంనగర్ జిల్లా కార్యదర్శి గంప చంద్రశేఖర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కుళ్ళ రాజేందర్, నాయకులు కానుగంటి అంజయ్య, కె. లక్ష్మణ్, రావుల శంకరయ్య, బి. రాంమూర్తి, గణేష్, ఈశ్వరయ్య, సహదేవ్, దూడూరి సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడు బాబుకు మాతృవియోగం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సొల్లు బాబు తల్లి సొల్లు సంతోషమ్మ(90) అనారోగ్యంతో గురువారం రాత్రి మృతి చెందింది. కాగా మృతురాలు సంతోషమ్మకు ఐదుగురు కొడుకులు, ఒక కూతురు కలదు.

**పలువురి పరామర్శ.....**

కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సొల్లు బాబు తల్లి సంతోషమ్మ మృతి పట్ల శుక్రవారం పలువురు మృతదేహాన్ని సందర్శించారు. వారి కుటుంబానికి ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, కౌన్సిలర్లు అపరాధ ముత్యం రాజు, గంగిశెట్టి ఉమామహేశ్వర్, రమేష్, కాంగ్రెస్ నాయకులు కొలిపాక సారయ్య, శంకర్, పుష్పలత, డీలర్ల సంఘం డివిజన్ అధ్యక్షులు సొల్లు అశోక్, న్యాయవాది కొత్తూరు రమేష్, వేల్పుల రత్నం, సాదుల రవీందర్, బాబు, శ్రీనివాస్ రెడ్డి, కొన్ని రాజిరెడ్డి, ఇంద్ర, కిరణ్, బండ కిషన్, కాజీపేట శ్రీనివాస్, రమేష్, మహేందర్, సలీం, వివిధ పార్టీల నాయకులు వారికి సంతాపం తెలిపారు.

## యువతకు స్ఫూర్తి ప్రధాత స్వామి వివేకానంద

### -మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

**సూర్య, చొప్పదండి**



స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తి ప్రధాత అని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. వివేకానంద యూత్ క్లబ్ చొప్పదండి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించగా రవిశంకర్ ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని వివేకానంద విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ స్వామి వివేకానంద భారత కీర్తిని విశ్వ వ్యాప్తం చేసిన గొప్ప యుగ పురుషుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ, వైస్ చైర్మన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి సాంబయ్య, ఎంపీపీ చిలుక రవీందర్,మార్కెట్ చైర్మన్ గడ్డం చుక్కరెడ్డి, వివేకానంద యూత్ క్లబ్ అధ్యక్షులు దండే శ్రీనివాస్,దూస రాము, మంచాల మోహన్, సిరిపురం తిరుపతి,ప్రదీప్, దండే లింగయ్య, లోక రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## శివాజీ మహరాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయండి

**సూర్య పెద్దపల్లి**

వీరోచిత పోరాటాలతో యువతలో ధీరత్వాన్ని నింపిన చత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహాన్ని పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని హిందూవాహిని జిల్లా సహ సంయోజక్ ఉయ్యంకర్ సాయికుమార్ శుక్రవారం కలెక్టర్ ముజామిల్ ఖాన్ కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ఇస్లాం రాజులు భారత దేశంపై దండెత్తి హిందువులను ఊచకోత కోస్తూ, హిందో దేవాలయాలను ధ్వంసం చేస్తున్న సమయంలో తల్లి జిజియా భాయి ఆదేశాల మేరకు ధర్మ సంస్థాపన కొరకు మొఘల్ రాజులను మట్టికరిపించిన యోధుడని కొనియాడారు. అలాంటి వీరుని విగ్రహం ఏర్పాటు చేయడం అత్యంత ఆవశ్యకమని స్పష్టం చేశారు. చాలాకాలంగా స్థానిక ప్రజాప్రతినిధులను కలిసి విన్నవించినా ఫలితం ఉండటం లేదని అన్నారు. అధికారులు స్పందించి జిల్లా కేంద్రంలో శివాజీ విగ్రహ ఏర్పాటుకు చొరవ తీసుకోవాలని కలెక్టరును కోరారు. ఆయన వెంట హిందు వాహిని పెద్దపల్లి నగర సంయోజక్ పూసాల శ్యాంసుందర్ ,వెంకట సాయి, రాకేష్, పవన్, తదితరులు ఉన్నారు.

## ఘనంగా గోధ రంగ నాయకుళ కళ్యాణం..

**సూర్య ఇబ్రహీంపట్నం..**



ఇబ్రహిపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో దనురు మాస ఉత్సవాలలో భాగంగా శుక్రవారం గోధరంగ నాయకుల కళ్యాణం ఘణంగా నిర్వహించారు ఈసందర్భంగా అర్చకులు తిరునగిరి కొండమాచార్యులు, సామోజి నవీన్ చార్యులు ,మంత్ర రాజం జానకి రామకృష్ణ చార్యులు,మంత్ర రాజం శ్రీనివాస్ చార్యులు, మంత్ర రాజం అరవింద్ కృష్ణా చార్యులు అతిపురతన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి అలయం లో వేంకటేశ్వర స్వామి, గోదదేవి అమ్మవారి కీ ప్రత్యేక మండపంలో కళ్యాణం నిర్వహించారు.అంతకు ముందు గోదదేవి, వెంకటేశ్వర స్వామి ఎదుర్కోల కార్యక్రమం,గ్రామం లో పల్లకీ సేవ జరిగింది.అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం దేవలయకమిటీ సభ్యులు నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామసర్పంచ్ సున్నం నవ్యశ్రీ, యామపుర్ సహకార సంఘ చైర్మన్ అంకతి రాజన్న,ఉపసర్పంచ్ అసతి పెద్ద రాజం,నాయకులు సున్నం సత్యం, దేశెట్టి రాజరెడ్డి, పెంట లింబద్రి,గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ అందుగుల నాగేష్,అలయ అభివృద్ధి కమిటీ సభ్యులు అరె నరేందర్,బస మల్లేష్,దోనికెన మహేందర్, సురేష్,కట్కం నారాయణ ,తులి శ్రీధర్,రాధరపు ప్రవీణ్, మల్లేష్ రాజు, బాపులాల్, శంకర్ ,జితేందర్, గంగారాం లాస్మన్న, అశోక్ భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ ట్రస్మా అధ్యక్ష, కార్యదర్శులుగా వెంకటేశ్వర్లు, రవీందర్ రెడ్డి

**సూర్య, హుజురాబాద్**





తెలంగాణ ప్రభుత్వ ఆమోదిత ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం ట్రస్మా హుజురాబాద్ మండల అధ్యక్షులుగా వకులాభరణం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా పారెడ్డి రవీందర్ రెడ్డిలు ఏకగ్రీవంగా ఎంపికైనట్లు ట్రస్మా జిల్లా అధ్యక్షులు కోరం సంజీవ రెడ్డి తెలిపారు. శుక్రవారం ట్రస్మా సభ్యులు సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. కోశాధికారిగా దాసరి కోటేశ్వర యాదవ్ ఎంపికయ్యారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా మాజీ అధ్యక్షులు బత్తుల రాజ్ కుమార్ యాదవ్, కామనీ రవీందర్, పరాంకుశం కిరణ్ కుమార్, విజయపాల్ రెడ్డి, మాడిశెట్టి ప్రసాద్, పిల్లల సతీష్, షాజు థామస్, మహిపాల్ రెడ్డి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఎంపికైన నూతన ట్రస్మా కార్యవర్గాన్ని ప్రైవేటు పాఠశాలల యజమానులు అభినందించారు. ఈ సందర్భంగా ట్రస్మా నూతన అధ్యక్షులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల ప్రయోజనాల కోసం తాను కృషి చేస్తానని, సమస్యలను సమిష్టిగా ఉండి పరిష్కరించు కుంటామని అన్నారు.

## ఘనంగా గోదాదేవి కళ్యాణ మహోత్సవ కుడారై వేడుకలు

**సూర్య - సుల్తానాబాద్**



ధనుర్మాసం ఉత్సవాలలో భాగంగా స్థానిక శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శుక్రవారం గోదా రంగనా యకుల స్వామి వారి కళ్యాణం, కూడారై వేడుకలను ఘనంగా నిర్వహించారు. ధనుర్మాసం సందర్భంగా భక్తులు తిరుప్పావై పాశురాలను స్వామివారికి నివేదించారు. శుక్రవారం కూడరై వెళ్లుం శీర్ గోవిందా అనే పాశురం ప్రాధాన్యత ను అనుసరించి మహిళలు శ్రీ వ్రతములు, సిరి నోములు ఆచరించారు. నైవేద్యాన్ని ఇత్తడి గంగాళాలు పాత్రలో నింపి స్వామికి సమర్పించారు. అనంతరం శ్రీమన్నారాయణ భక్తులు సాదుల సునీత సుగుణాకర్ దంపతులు నైవేద్యాన్ని భక్తులకు వాయనంగా ఇచ్చారు. అర్చకులు సౌమిత్రి వేణుమాధవ్, శ్రావణ్ కుమారచార్యులు వేద మంత్రోచ్చారణలతో గోదాదేవి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు కు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం విజయ రమణారావు వేణుగోపాల స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ పల్లా మురళి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే విజయ రమణారావు ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పల్లా మురళి సదా లక్ష్మి, వికాశతరంగిని భాద్యులు, సీనియర్ జర్నలిస్టు సాదుల సుగుణాకర్ సునీత దంపతుల తో పాటు ఎంపీపీ బాలాజీ రావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ దంపతుల తో పాటు పెద్ద ఎత్తున భక్తులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# వాడి వేడిగా ముత్తారం మండల సర్వ సభ్య సమావేశం

## - సమస్యలపై నిలదీసిన సభ్యులు - నల్ల కండువాతో సభలో నిరసన వ్యక్తం చేసిన సర్పంచ్

సూర్య ముత్తారం



ముత్తారం మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కొరకు ప్రతి మూడు నెలలకోసారి నిర్వహించే సర్వసభ్య సమావేశం వాడి వేడిగా కొనసాగింది. శుక్రవారం ఎంపీపీ జక్కుల ముత్తయ్య అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో సభ్యులు సమస్యల పై అధికారులను నిలదీశారు. ఖమ్మంపల్లి సర్పంచ్ సముద్ర రమేష్ గ్రామ సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారని నిరసన వ్యక్తం చేస్తూ సమావేశంలో నల్ల కండువా ధరించి, పోడియం ముందు కూర్చొని తన నిరసన వ్యక్తం చేశారు. సర్పంచ్ లేకుండానే గ్రామ సమావేశం నిర్వహిస్తున్నారని, తన ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ సెక్రెటరీ అధికారులు కుమ్మక్కై సర్పంచ్ లేకుండానే సమావేశాలు నిర్వహిస్తున్నారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం పలు శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలు చదువుతుండగా సభ్యులు అభివృద్ధి పనులపై నిలదీశారు. మండలంలోని పలు గ్రామాల్లో రైతులు తమ భూములను సర్వే చేయడం కొరకు దరఖాస్తు చేసుకుంటే సర్వే అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని దీనివల్ల రైతుల మధ్య గొడవలు తలెత్తుతున్నాయని అన్నారు. సర్పంచ్ పదవి కాలం ముగిసిన మండలం లోని సమస్యలు పరిష్కారం కాలేదని ఇది అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. మండలంలో మిషన్ భగీరథ పనులు అస్తవ్యస్తంగా జరిగాయని సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ పైప్ లైన్ కొరకు పటిష్టంగా ఉన్న సిసి రోడ్డును సైతం ధ్వంసం చేశారని, సభ దృష్టికి తీసుకొచ్చారు. సీతంపేట గ్రామంలో గత కొన్నేళ్లుగా ఎస్సీ కాలనీకి మిషన్ భగీరథ అనేది అందడం లేదని ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సమస్యను పరిష్కరించడం లేదని సర్పంచ్ నగేష్ తెలిపారు. గ్రామంలోని స్మశాన వాటిక పనులు జరపడానికి ప్రభుత్వ భూమిని కేటాయించినప్పటికీ అధికారులు హద్దులు చూపించడంలో నిర్లక్ష్యం చెస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. ఉపాధి హామీ ప్రతి ఒక్కరికి వంద రోజులు పనులు కల్పించాలని ఉండగా దానికి విరుద్ధంగా సంవత్సర తరబడి కొంతమంది పనిచేస్తున్నారని సభ దృష్టికి తీసుకు వచ్చారు. గతంలో జరిగిన సమావేశాలకు కొన్ని శాఖల అధికారులు హాజరు కావడం లేదని అలాంటి అధికారులపై ఉన్నతాధికారులకు ఎందుకు ఫిర్యాదు చేయడం లేదని, ఫిర్యాదు చేస్తే వారిపై చర్యలు ఎందుకు లేవని సమావేశంలో ఎంపీడీవో ను నిలదీశారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు వివరించడంలో ఆయా శాఖల అధికారులు విఫలమవుతున్నారని, దీంతో ప్రజలకు ప్రయోజనాలు సమకూరడం లేదని సభ్యులు అసహన వ్యక్తం చేశారు. మండలంలోని పలువురు సర్పంచులు మాట్లాడుతూ తమ పదవి కాలం ముగిసిపోతున్న అధికారులు సమస్యల పరిష్కారం చూపడం లేదని మొక్కుబడిగా సమావేశాలు నిర్వహిస్తున్నారే తప్ప శాశ్వత పరిష్కారాలు చూపడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బండి రాజేశ్వరి, ఎంపీడీవో కలికోట శ్రీనివాస్, కార్యాలయ సూపరిడెంట్ రామకృష్ణ, వైస్ ఎంపీపీ సుధాటి రవీందర్ రావు, సర్పంచ్ల ఫోరం మండల కన్వీనర్ నూనె కుమార్, సర్పంచులు సముద్రాల రమేష్, మేడగొని సతీష్ గౌడ్, పులిపాక నగేష్, గాధం స్రవంతి, తూటి రజిత రఫీ, ఉప్పు సుగుణ, ఎర్రం శారద, ఎంపీటీసీలు పోతిపెద్ది కిషన్ రెడ్డి, అల్లం తిరుపతి, మండలం లోని అధికారులు పాల్గొన్నారు.

## పలువురు కార్యకర్తలనీ పరామర్శించిన ఎమ్మెల్యే

సూర్య, రాయికల్



రాయికల్ మండలంలో ని పలు గ్రామాలకు చెందిన కార్యకర్తలను సంజ య్ కుమార్ పరామర్శించారు. రాయి కల్ మండలం చింతలూరు బషీర్ పల్లి గ్రామ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బిలు నాయక్ అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా,వడ్డె లింగాపూర్ గ్రామ బిఆర్ఎస్ నాయకులు గంగ నరసయ్య,లోక్య నాయక్ తండ బిఆర్ఎస్ నాయకులు నిమ్యా నాయక్ లు అనారోగ్యంతో బాధపడుతూ జగిత్యాల జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉండగా శుక్రవారం ఎమ్మెల్యే వారిని పరామర్శించి,ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకునీ,మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఎమ్మెల్యే వెంట సర్పంచ్లు అనుపురం శ్రీనివాస్ గౌడ్,వడ్డే లింగాపూర్ సర్పంచ్ పాలకుర్తి రవి,నాయకులు బాపూరావు నాయక్ ఉన్నారు.

## గాయత్రి బ్యాంక్ లో ప్రతి ఖాతాదారునికి ఇన్సూరెన్స్ సౌకర్యం

సూర్య, మెట్ పల్లి



పట్టణంలోని గాయత్రి బ్యాంకులో ప్రతి ఖాతాదానికి గాయత్రి నిర్భయ సేవింగ్ ఇన్సూరెన్స్ సౌకర్యం ఉన్నది అని బ్యాంక్ మేనేజర్ అన్నారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ చింతలపేట్ గ్రామం వాసి అయినా కర్రె రమేష్ కొన్ని నెలల క్రితం జగిత్యాలలో రోడ్డు ప్రమాదంలో చనిపోవడం జరిగినది. ఆ ఖాతాదారునికి గాయత్రి నిర్భయ సేవింగ్ ఒక లక్ష రూపాయలు ఇన్సూరెన్స్ సౌకర్యం ఉన్నందున దాన్ని నామిని అయి తల్లి కర్రె జగ్గమ్మకు గాయత్రి బ్యాంక్ జగిత్యాల ఏజీఎం బింగి తిరుపతి చేతుల మీదుగా ఇన్సూరెన్స్ చెక్కును వారికి అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ నిర్భయ సేవింగ్ ఇన్సూరెన్స్ ఉండడం గాయత్రి ఖాతాదారులకు ప్రమాదవశాత్తు జరిగే ప్రమాదాలకు ఇది వర్తింపజేయడం చాలా మంచి పాలసీ అని అన్నారు. ఇటువంటి గాయత్రి బ్యాంక్ సేవలనూ ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, అలాగే బ్యాంకు సేవలను వ్యాపారం మరియు ఇతరత్రా సేవలకు రుణాలనూ తీసుకొని గాయత్రి బ్యాంక్ సేవలను వినియోగించుకోవాలని పట్టణం మరియు గ్రామీణ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ శశిధర్ చారి పాల్గొన్నారు.

## మంత్రిచే ప్రారంభానికి సిద్ధం

సూర్య, సెంటినరీ కాలనీ



రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం శనివారం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించినట్లు సర్పంచ్ గంట పద్మ వెంకట రమణారెడ్డి తెలిపారు. రూ.23 లక్షలతో ఈ భవనం నిర్మాణం పూర్తయిందని సర్పంచ్ తెలిపారు. అదే విధంగా పల్లె దావఖన భవనము కూడా మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించినట్లు సర్పంచ్ తెలిపారు.

## విద్యుత్ అంతరాయం..

సూర్య ఇబ్రహీంపట్నం

శనివారం రోజున ఇబ్రహీంపట్నంలో సబ్ స్టేషన్ మెయింటెనెన్స్ వల్ల ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని కావున రైతులు, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ ఆపరేషన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు

## నిత్యావసర వస్తువులు పంపిణీ

-అభినందించిన డీవైపీఎం ముప్పిడీ

సూర్య, సెంటినరీ కాలనీ



సెంటినరీ కాలనీకి చెందిన శ్రీ వివేకానంద సింగరేణి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం వీర్లపల్లి గ్రామంలోని ఈశ్వర కృప వృద్ధాశ్రమం కు ఉచితంగా నిత్యావసర వస్తువులు అందించారు. స్వామి వివేకానంద 161 జయంతి సందర్భంగా అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆర్జీ-3 డివిజన్ పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి చేతుల మీదుగా ఆశ్రమం అధ్యక్షులు పిటి స్వామి, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, మాధవరెడ్డి కి బియ్యం బస్తాలు, నిత్యావసరస్తులు అందజేశారు. వీరి ఉదారతను పలువురు అభినందిం చారు. వివేకానంద అసోసియేషన్ అధ్యక్షులు తక్కల్ల రాములు, ఉపాధ్య క్షులు పోతరాజు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పులిపాక రాజన్న, సభ్యులు సుధాకర్,బైరం సదానందం, గోపాల్, పొన్నం సదయ్య, మోరె శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రజా పాలన దరఖాస్తుల విషయంలో.. ఇద్దరు కార్యదర్శుల గొడవ..

సూర్య బోయినపల్లి

బోయినిపల్లి మండలం ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం రోజున అది, కారి ముందు ఇద్దరు కార్యదర్శులు ప్రజా పాలన దరఖాస్తుల విషయంపై మాటల యుద్ధం ప్రారంభమై, ఆ ఇద్దరు కొట్టుకొని,గల్లలు చింపుకునే వరకు వచ్చింది. వివరాల్లోకి వెళితే ప్రజాపాలన దరఖాస్తుల విషయంపై మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులు మాట మాట పెరిగి గల్లలు పట్టుకొని కొట్లాటకు దారి తీసింది. పనులు నిమిత్తం మండల పరిషత్ కి వెళ్ళిన ప్రజలు ఇట్టి గొడవను చూసి ఆశ్చర్యపోయారు .ప్రజా పాలన దరఖాస్తులు క్షేమంగా ఆన్లైన్ అవుతున్నాయ అన్న అనుమానాలు మండలంలో చర్చనీయాంశంగా మారింది.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన దరఖాస్తులు క్షేమమేనా అని ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు .దీనిపై ఉన్నత స్థాయి అధికారులు విచారణ చేపట్టాలని మండల గ్రామ ప్రజలు కోరుచు న్నారు.

## మంత్రి సీతక్క ను కలిసిన ఎఫ్ సి ఎం ఆనంద్.

సూర్య, ఇల్లంతకుంట

రాష్ట్ర పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ను రాష్ట్ర ఫుడ్ కమీషన్ సభ్యులు ఓరగంటి ఆనంద్ మర్యాద పూర్వకంగా కలిసి బొకేను అందించి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం హైదరాబాదులోని శాసనసభ సభ్యుల నివాస సముదాయంలో మంత్రి సీతక్క తో భేటీ అయి కమీషన్ యొక్క విధివిధానాలు,కార్యకలాపాల గురించి చర్చించినట్లు వివరించారు. బిఈ కార్యక్రమములో కమీషన్ చైర్మన్,సభ్యులు,అధికారులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ముగ్గుల పోటీలు

సూర్య రుద్రం



సంక్రాంతి పండగ పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ తెలుగు వాళ్ల సంస్కృతి సంప్రదాయాల్లో ఈ పండుగలు ఒక భాగమని అన్నారు. సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవ లిసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు సంస్కృతి సంప్రదాయాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా స్వామి వివేకనంద చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు, స్కూల్ డైరెక్టర్లు తిపిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎలిగేటి నరేష్, ఎర్రం గంగ నర్సయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్.ఎల్.పీ పదోన్నతి ఉతర్వులను అందజేసిన ఆర్జీ -3 జీ.ఎం

సూర్య, సెంటినరీ కాలనీ



సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ లో పని చేసే ఉద్యోగులకు పదోన్నతుల ఉత్తర్వులను జిఎం నరేంద్ర సుధాకరరావు అందచేశారు. జీ.ఎం కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు రహన్ షరీఫ్ మరియు తాళ్ళపల్లి నారాయణలకు ఎస్ ఎల్ పి / టైం బాండ్ ప్రమోషన్స్ జీఎం చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు మాట్లాడుతూ ఆర్జీ -3 ఏరియాలో 91 మంది ఉద్యోగులు అర్హత కలిగి ఉన్నారని, వారికి వారి సంబంధిత గనులు/ విభాగాలకు ఉత్తర్వులు అందజేశామని తెలియజేశారు. ప్రతి సంవత్సరం జనవరి నెలలో టైం బాండ్ ప్రమోషన్స్ అందజేస్తున్నామని అలాగే వీరికి రావలసిన ప్రయోజనాలను జనవరి నెల జీతం నుండి అందుతాయని, ఉద్యోగులు అంకితభవంతో పనిచేయాలని తమ విధుల నందు నైపుణ్యాన్ని పెంచుకోవాలని అలాగే భద్రత ను దృష్టిలో ఉంచుకొని పనిచేయాలని, సంస్థకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. అలాగే పదోన్నతులు పొందిన ఉద్యోగిని ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జీఎం గుంజపడుగు రఘుపతి, ఏరియా సేఫ్టీ అధికారి సి. హెచ్ వెంకట రమణ, ఐఈడీ డీజఎం కాలేపు చంద్ర శేఖర్, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, సివిల్ డీజీఎం పద్మ రాజు, ఏరియా సెక్యూ రిటీ అధికారి ఈ. లక్ష్మీ నారాయణ లతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

సూర్య, హుజురాబాద్



ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు శుక్రవారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొల్లూరి కిరణ్, కాజీపేట శ్రీనివాస్, మహిళా మండల అధ్యక్షురాలు లావణ్య, పట్టణ మహిళా అధ్యక్షురాలు పుష్పలత, నాయకులు సంపత్, విజేందర్, లక్ష్మి, రాధ, బిక్షపతి, ఇంద్రసేనారెడ్డి, కిరణ్ రెడ్డి, ప్రవీణ్, నాగరాజు, కుమార్, వెంకట్ రెడ్డి, ఖలీల్, సదానందం, కుడికాల శ్రీనివాస్, రియాజ్ పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

సూర్య, హుజురాబాద్



హుజురాబాద్ కోర్టు ఆవరణలో శుక్రవారం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా న్యాయవాదులు, కోర్టు మహిళా సిబ్బంది పాల్గొని వివిధ ఆకర్షణీయమైనటువంటి రంగవల్లులు వేశారు. పోటీలో అందంగా ఉన్న ముగ్గులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ సీనియర్ సివిల్ జడ్జి కే. వెంకటేష్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి పాలడుగు అలేఖ్య, రెండవ అదనపు మెజిస్ట్రేట్ జి. స్వాతి, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు, కంకణాల భగవాన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బార్ అసోసియేషన్ సభ్యులు, మహిళా న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 24న ఇసుక కుప్ప బహిరంగ వేలం

సూర్య ఇల్లందకుంట

ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామ సమీపంలో అక్రమంగా తరలిస్తున్న ఇసుకను ఎస్ హెచ్ ఓ ఇల్లందకుంట వారు ఇసుక ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకుని తహసిల్దార్ కార్యాలయంలో నిలువ చేసినటువంటి ఇసుక కుప్పను ద్వితీయ శ్రేణి అదరపు న్యాయమూర్తి వేలం వేయుటకు ఆదేశాలు ఇచ్చినందున ఈనెల 24న ఉదయం 11-30 గంటలకు బహిరంగ వేలం వేయుటకు నిర్ణయించడమైనదని మండల తాసిల్దార్ రాణి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. కావున ఆసక్తిగల వారు ఈనెల 23 లోపు రూ.1000 ధరావత్ సొమ్మును తహసిల్దార్ ఇల్లందకుంట పేరున డిడి రూపంలో చెల్లించి వేలంలో పాల్గొనవలసిందిగా కోరుతున్నారు.

# 'ఖని' లో డీసీఎం వ్యాన్ బీభత్సం

## -బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:**
ఓ డీసీఎం డ్రైవర్ అతివేగం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని రోడ్డు పక్కన ఉన్న దుకాణాల్లోకి అతను నడిపే వ్యాన్ దూసుకొచ్చి బీభత్సం సృష్టించింది. అదృష్టవశాత్తు ఈ ఘటనలో ఎటువంటి ప్రాణనష్టం జరగ లేదు. వివరాల్లోకి వెళితే శుక్రవారం తెల్లవారుజామున ఆర్టీసీ బస్ స్టేషన్ ఎదుట రాజీవ్ రహదారిపై మంచిర్యాల వెళ్తున్న డీసీఎం వ్యాన్ రోడ్డు, హోటళ్ల పక్కన పార్కింగ్ చేసిన



ద్విచక్రవాహనాలపై దూసుకెళ్లింది. ఈ ఘటనలో నాలుగు ద్విచక్ర వాహనాలు ధ్వంసం కాగా ఒక సైక్లిస్ట్‌కు స్వల్పగాయాలు అయ్యాయి. ఎలాంటి ప్రాణ నష్టం జరగక పోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాద విషయం తెలుసుకున్న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఘటన స్థలానికి చేరుకొని ప్రమాదంలో నష్టపోయిన బాధితులను పరామర్శించారు. జీవనోపాధి కోసం రోడ్డు పక్కనే షాపులు నిర్వహించుకుంటున్న వారికి నష్టం చేస్తూ అతివేగంతో నిర్లక్ష్యంగా వాహనం నడిపిన వ్యక్తిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. పొట్ట కుటీ కోసం టీ స్టాల్స్ నిర్వహించుకుంటున్న నిర్వాహకులు ఈ ప్రమాదంతో నష్టం జరిగి రోడ్డున పడే పరిస్థితి



వచ్చిందని వాపోయారు. ఈ ఘటనకు సంబంధించి వాహనాన్ని నిర్లక్ష్యంగా నడిపిన బాధ్యుడైన డ్రైవర్ పై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే నష్టపోయిన బాధితులకు అన్ని విధాల ఆదుకునే విధంగా కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఆయన వెంట నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ తో పాటు మున్సిపల్ కమిషనర్, ఇతర అధికారులు, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి తదితరులు ఉన్నారు.

## పందెం కోడి వేలంపాటను ఆపాలని ఆర్టీసీ అధికారులను కోరిన కోడి యాజమాని

**సూర్య రుద్రంగి**
మూడు రోజుల క్రితం కరీంనగర్ ఆర్టీసీ బస్ స్టాండ్ లో దొరికిన పందెం కోడి వేలంపాటను ఆపాలని ఆర్టీసి డీపో అధికారులను కోడి యాజమాని శుక్రవారం కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెల్లూరు జిల్లా కావలికి చెందిన వల్లపు మహేష్ రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మికునిగా పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. తన బంధువులు ఇచ్చిన పందెం కోడిని తీసుకొని రుద్రంగి నుండి మహేష్ సంక్రాంతి పండగకు నెల్లూరుకు వెళ్తుండగా దాదాపు 12 గంటల సమయంలో వరంగల్ లో నిద్రమత్తులో బస్సు నుండి దిగడం జరిగిందని, కోడి లేదని తెలుసుకొని వెతికే క్రమంలో బస్సు మారిపోవడం జరిగిందని తెలిపారు. కరీంనగర్ ఆర్టీసి డీపో అధికారులు పందెం కోడిని వేలంపాట వేస్తున్నారని తెలవడంతో ఆ కోడి నాదేనంటూ దానికి సంబంధించిన ఆధారాలు ఉన్నాయని వేలంపాటను ఆపాలని అధికారులను కోరడం జరిగిందని వల్లపు మహేష్ తెలిపారు.

## అక్రమంగా చెరువు నీటిని వ్యవసాయ భూమిలోకి తరలిస్తున్న వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**సూర్య ముస్తాబాద్**



ముస్తాబాద్ మండలము నమాపుర్ గ్రామ శివారులోని మల్లెడ చెరువు(మల్లారెడ్డి చెరువు)కు గండి కొట్టి అక్రమంగా నీటిని తన వ్యవసాయ భూమిలోకి తరలిస్తున్న మాజీ ముఖ్యమంత్రి మెన అల్లుడు వెన్నమనేని పూర్ణ చందర్ రావు,చెరువు యొక్క ప్రధాన తుముకు గండి కోట్టి,నిబంధనలకు విరుద్ధం

## కోర మీసాల వెంకన్నకు ప్రత్యేక పూజలు....

**సూర్య చిగురు మామిడి..**



సుందరగిరి కోరమీసాల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ధనుర్మాసంలో భాగంగా ఆలయ అర్చకులు శేషం సత్యనారాయణ చార్యుల ఆధ్వర్యంలో కుడారై ఉత్సవం కన్ను పండుగ నిర్వహించి గోదాదేవి శ్రీకృష్ణునికి గులాబీ పుష్పాలతో అష్టోత్తరశత నామం తో ప్రత్యేకపూజలు నిర్వహించారు, కరీంనగర్ జిల్లా చిగురుమడి మండలం సుందరగిరి గ్రామంలో వెలసిన భక్తుల కోరికలు తీర్చి కొంగుముడి బంగారమైన చరిత్ర ఆత్మగల సుందరగిరి కోరమీసాల వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ధనుర్మాసులో భాగంగా 14వ తారీకు ఆదివారం రోజున గోదాదేవి కళ్యాణ అనంతరం, అన్నదానం కార్యక్రమం ఉంటుందని ఆలయ నిర్వహణ కమిటీ తెలిపారు, ఈ కార్యక్రమానికి విచ్చేసి గోదా కళ్యాణం తిలకించి అన్న ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ జూనియర్ రికార్డు అసిస్టెంట్ బూట్ల కవిత, ఆలయ కమిటీ సభ్యులు, బొల్లబత్తిని మహేష్, గుండెకారి మాధవ్, అలాగే చీకోటి రమణయ్య గందె రాజయ్య బొల్లం కనకయ్య,పైడిపల్లి ఆంజనేయులు,తూముల బిక్షపతి,బొల్లబత్తిని నవికృష్ణ, దాసరి సాత్విక,ఆలయ సిబ్బంది, రాజయ్య, సమ్మయ్య, తదితరులు ఉన్నారు.



## అభివృద్ధి పనులు త్వరగా చేపట్టాలని కోరుతూ కమిషనర్ కు వినతి

**సూర్య-గోదావరిఖని**
రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించి గత కౌన్సిల్ సమావేశంలో ఆమోదం తెలిపిన అభివృద్ధి పనులతో పాటు తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ కింద మంజూరైన అభివృద్ధి పనులను వెంటనే చేపట్టాలని కోరుతూ నగరపాలక సంస్థ కమిషనర్ నాగేశ్వర్ కు బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు కార్పొరేటర్లు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. పట్టణ ప్రగతి నిధుల నుంచి రోడ్లు, మురికి కాలువలు, మంచినీటి సౌకర్యం ఏర్పాటుకు సంబంధించి ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జిల్లా కలెక్టర్కు ప్రతిపాదనలు పంపడం జరిగిందని, ఎన్నికల కోడ్ రావడంతో ఆ ప్రతిపాదనలు పెండింగ్ లో ఉన్నాయని కార్పొరేటర్లు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. కౌన్సిల్ ప్రతిపాదించిన అభివృద్ధి పనులతో పాటు టియుఎఫ్ఐడిసి నిధుల నుంచి చేపట్టే పనులకు సంబంధించిన నిధులు విడుదల అయ్యేలా కృషిచేసి, అభివృద్ధి పనులు చేపట్టాలని వారు కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో కార్పొరేటర్లు ముదాం శ్రీనివాస్, దుబాసి లలిత మల్లేష్, నగునూరి సుమలత రాజు, దాతు శ్రీనివాస్, ఇంజపురి పులేందర్ తదితరులు ఉన్నారు.

## పలువురు సర్కిల్ ఇన్స్పెక్టర్ ల బదిలీలు

**సూర్య జగిత్యాల**
వివిధ జిల్లాల్లో పని చేస్తున్న పలువురు సిఐలను బదిలీ చేస్తూ శుక్రవారం మల్టీ జోన్ -1 పోలీస్ ఎస్టాబ్లిష్మెంట్ బోర్డు ఐ జి, పోలీస్ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.వారంతా వెంటనే సంబంధిత ఆఫీసర్లకు రిపోర్ట్ చేయాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కగజ్ నగర్ లో పని చేస్తున్న సి ఐ బుద్ధ స్వామిని జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ బదిలీ చేశారు. ప్రస్తుతం ఇక్కడ పని చేస్తున్న నటేష్ ను ఐజిపి కి రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. జగిత్యాల డి ఏస్ బి లో పని చేస్తున్న నాగేశ్వరరావు ను మల్యాల సర్కిల్ కు బదిలీ చేశారు. మల్యాల పని చేస్తున్న కోటేశ్వర్ ను కరీంనగర్ కు సి ఎస్ బి కి బదిలీ చేశారు. సి ఎస్ బి లో పని చేస్తున్న సృజన్ రెడ్డి ని సి ఎస్ బి -1 లో వేకెన్సీ ఉంచారు. జగిత్యాల సిసిఎస్ ఉన్న వెంకటేశ్వర్లను జగిత్యాల డి ఎస్ బి లో వేకెన్సీ లో ఉంచారు. రామగుండం కమిషనరేట్ మంథని సర్కిల్ లో పని చేస్తున్న సతీష్ ను ధర్మపురి సర్కిల్ కు బదిలీ చేశారు. అక్కడ ప్రస్తుతం పని చేస్తున్న రమణమూర్తి ని ఐ జి పి కి రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల డి సి ఆర్ బి లో పని చేస్తున్న రఘుపతిని సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్ కు బదిలీ చేశారు. ప్రస్తుతం అక్కడ పని చేస్తున్న ఉపేందర్ ను ఐజి కి రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. కామారెడ్డి డి ఎస్ బి 2 లో ఉన్న చంద్రశేఖర్ రెడ్డిని కామారెడ్డి టౌన్ పి ఎస్ కు బదిలీ చేశారు. జగిత్యాల డి సి ఆర్ బి లో ఉన్న రాజారెడ్డిని భైంస టౌన్ పోలీస్ స్టేషన్ కు, అక్కడ పని చేస్తున్న ఎల్ శ్రీను ను ఐజి కి రిపోర్ట్ చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు.



## యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద

**సూర్య మల్లాపూర్**
భారతీయ తత్త్వవేత్త స్వామి వివేకా నంద జయంతి వేడుకలను పురస్కరించుకొని యువజన సంఘాల సమితి జిల్లా అధ్యక్షులు బొడ్డు రాజేష్ ఆద్వర్యంలో మండలంలోని సాతరం గ్రామంలో యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాతూ.. స్వామి వివేకానంద భారతదేశ ఖ్యాతిని, సంస్కృతీ సంప్రదాయాలను ప్రపంచానికి చాటిచెప్పారని వారి బోధనలు యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గున్నల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు కొప్పెరా హనుమంతు, గడ్డం లింగారెడ్డి, గుర్రపు శ్రీనివాస్, యువజన నాయకులు బడే బాలు, జంగ గోపి, బడే రాజేష్, దాసరి రాజేందర్, ఆర్మూరి శ్రీకాంత్, చిట్యాల రంజిత్, గ్రామ పెద్దలు అచ్చ చిన్నా రాజం,గంగాధరి రమేష్, తదితరులు పాల్గొన్నారు



## వివేకానందుని బాటలో నేటి యువత నడవాలి

**సూర్య, హుజురాబాద్**
స్వామి వివేకానంద జీవితం స్ఫూర్తిదాయకమని, స్వామి వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని నేటి యువత ముందుకు నడవాలని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. పలువురు ఆయన దేశానికి చేసిన సేవలు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, కౌన్సిలర్లు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, వెంకట్ రెడ్డి, కమిషనర్ సమ్మయ్య, ఫుడ్ ఇన్స్పెక్టర్ కిషన్ రావు, నాయకులు కొలిపాక శ్రీనివాస్, కాజీపేట శ్రీనివాస్, ఎండి. ఇమ్రాన్, బత్తుల సమ్మయ్య, ఎర్రబోజు నారాయణ, డిష్ రమేష్, మిల్కూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**బిజెపి ఆధ్వర్యంలో.....**
స్వామి వివేకానంద జయంతి వేడుకలు హుజురాబాద్ లో శుక్రవారం బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాధర్, కృష్ణారెడ్డి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వివేకానందుడు దేశానికి చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, కౌన్సిలర్ వెంకట్ రెడ్డి, నాయకులు సుమన్, బొరగాల సారయ్య, దేవేందర్ రావు, తూర్పాటి రాజు, యాల సంజీవరెడ్డి, రావుల వేణు, కొలిపాక శ్రీనివాస్, నాసాని కేశవ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**సూర్య మేడిపల్లి**
మండలంలోని కొండాపూర్ గ్రామంలో శుక్రవారం రోజు స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఆ గ్రామ సర్పంచ్ ద్యావనపెల్లి అభిలాష ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అభిలాష్ మాట్లాడుతూ స్వామి వివేకానంద మన భారత దేశ ప్రతిభను, ఖ్యాతిని ప్రపంచ నలుమూలల చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అని అభివర్ణించాడు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మ్యాకల రాజు,గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎస్ డీ ఇసాక్,గ్రామ వార్డు మెంబర్లు,యువకులు,ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి గా శేఖర్.

**సూర్య జగిత్యాల**
జగిత్యాల జిల్లా మానవ హక్కుల కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి గా చేకూట శేఖర్ ను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు ఎనుగందుల వెంకటేష్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.మానవ హక్కుల రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మొగుళ్ళ చంద్ర శేఖర్ ఆదేశాల మేరకు శేఖర్ ను జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియమించినట్లు వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా మానవ హక్కుల కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ మాట్లాడుతూ తన నియామకానికి సహరించిన జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# హిందూ ధర్మ పరిరక్షణే ఆర్.ఎస్.ఎస్ ధ్యేయం

**– జిల్లా సహ శారీరక్ ప్రముఖ్ సత్యం.**

**సూర్య, రాయికల్**



హిందూ ధర్మ పరిరక్షణే ఆర్.ఎస్.ఎస్ ధ్యేయమని జిల్లా సహ శారీరక్ ప్రముఖ్ నూతికట్ల సత్యం అన్నారు. శుక్రవారం రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన సంక్రాంతి ఉత్సవము, వివేకానంద జయంతి లలో ప్రధాన వక్త గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి ప్రకృతిలో వచ్చే మార్పుల ఆధారంగా సూర్యుడు ధనుస్సు రాశి నుండి మకర రాశి లో ప్రవేశించిన సందర్భంగా జరుపుకునే పండుగ అని అన్నారు. హిందూ పండుగల్లో సామాజిక సమరత, ఐక్యత, సనాతన ధర్మ ఆచరణలు ఇమిడి వున్నాయని అన్నారు. సంఘం నిత్యశాఖ ద్వారా వ్యక్తినిర్మాణం చేస్తుందని, జాతీయ భావన, దేశభక్తి, సమర్పణ, త్యాగ భావాలను, ధైర్యాన్ని,మానసిక,శారీరక ధారుఢ్యాలను వికసింప జేస్తుందని,శాఖ మనోవిజ్ఞాన కేంద్రం గా పని చేస్తుందని అన్నారు. స్వామి వివేకానంద ఆశయాలను సంఘం ఆచరిస్తుందని,యువత వివేకానంద ఆశయాలను స్ఫూర్తి గా తీసుకొని ఆదర్శవంతమైన శక్తివం తమైన యువశక్తి గా ఎదిగి,దేశహితం కోసం భాగస్వాములు కావాలని అన్నారు. ఈ నెల–22 న అయోధ్య లో శ్రీరాముని విగ్రహ ప్రాణప్రతిష్ఠతో 500 వందల సంవత్సరాల నుండి పోరాట చేసిన కోట్లాదిమంది హిందువుల కళ సాకరమవుతు ందని,ఆ రోజున హిందువులందరు తమతమ నగరాల్లో,గ్రామాల్లో గల దేవాలయాలను దర్శించుకుని,ఈ విగ్రహ ప్రతిష్ట మహెూత్సవాన్ని టీవీల్లో తిలకించాలని,ఆ రోజు రాత్రి ప్రతీ ఇంటిలో ఐదు దీపాలు వెలిగించాలని, రెండు దీపాలు ఇంటి లో దేవుని వద్ద,రెండు దీపాలు ఇంటి ముఖ ద్వారం వద్ద,ఒకటి తులసీ మాత వద్ద వెలిగించాలని,ఐదు దీపాలు ఐదు వందల సంవత్సరాల పోరాట విజయానికి ప్రతీక అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖండ కార్యవాహ్ వేల్పుల స్వామి యాదవ్,కుర్మ మల్లారెడ్డి,దొంగ జితేందర్,సురేందర్,సుంకిశాల సత్యం,బయ్యని అంజి,లోకిని స్వామి,రొట్టె శ్రీధర్,గజ్బిన్కర్ కిరణ్, మహేష్,నవనీత్,పవన్,జశ్వంత్,శ్రీకర్,శ్రీమాన్, అభిరాం తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాయికల్ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు మాట్లాడుతూ ప్రపంచానికి భారతదేశం ఆధ్యాత్మిక విలువలను చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని,ఆయన బోధనలు ఎప్పుడూ యువతకు స్ఫూర్తినిస్తా యన్నారు. ఆయన ప్రసంగాలు యువకుల్లో చైతన్యం నింపుతాయని, అందుకే ఆయన జయంతి రోజైన జనవరి 12న జాతీయ యువజన దినోత్సవం లేదా నేషనల్ యూత్ డే నిర్వహించాలని 1984లో భారత ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. 1985 నుంచి ఏటా వివేకానందుడి ఆదర్శాలు కొనసాగేలా యువజన దినోత్సవం జరుపుకుంటున్నాం అని, యువ దివస్ అని కూడా పిలుస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ అధ్యక్షులు కొమ్ముల ఆది రెడ్డి, జెడ్ సి కాటిపెల్లి రామ్ రెడ్డి, డిసి బత్తిని భూమయ్య,కోశాధికారి గంట్యాల ప్రవీణ్,లయన్స్ సభ్యులు ఎద్దండి దివాకర్, కొత్తపెల్లి రంజిత్,వాసం ప్రసాద్ పాల్గొన్నారు.

## స్వగ్రామన్ని పర్యటించిన మేడిపల్లి సత్యం

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



ఎల్లారెడ్డిపేట మండలంలో మేడిపల్లి సత్యం పర్యటించారు. శుక్రవారం మండల కేంద్రంలో చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పర్యటనలో భాగంగా మొదటగా మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యాలయాన్ని ప్రారంభించారు. కాంగ్రెస్ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గొల్లపల్లిలోని సత్య పీరీల దర్గా (చారియల్ బాబా) ను దర్శనం చేసుకున్నారు. తన స్వగ్రామమైన కోరుట్లపేట గ్రామానికి వెళ్లి తన బంధువులతో, చిన్నటి నాటి మిత్రులతో కలిసి ఆప్యాయంగా పలుకరించారు. మండల కాంగ్రెస్ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్య క్రమంలో మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మటి నరసయ్య, మైనారిటీ నాయకులు సాహెబ్, గౌస్, కాంగ్రెస్ నాయుకులు రాజు నాయక్, చెన్ని బాబు, కొడిమ్యల మండల కాంగ్రెస్ నాయకులు మండల ప్రెసిడెంట్ చిలివెరి నారాయణ గౌడ్ , కేడీసీసీ డైరక్టర్ మల్లికార్జున్ రెడ్డి, తిప్పయపల్లే సర్పంచ్ మల్లేశం, కొడిమియల్ మండల మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు సయ్యేద్ హుస్సేన్, బాపి రెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మొదటి వారంలో ఉద్యోగులకు వేతనాలు ఇవ్వడం పట్ల హర్షం

**సూర్య, హుజురాబాద్,**

రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి వారంలోనే వేతనాలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించడం పట్ల తెలంగాణ స్టేట్ టిసిటిఎన్జీవోస్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వేతనాలను మొదటి వారంలో ఇస్తామని మాట ఇచ్చిన ప్రకారం వేతనాలు ఇవ్వడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు ఉద్యోగుల సమస్యల పట్ల సీఎం సానుకూలంగా ఉండడం హర్షనీయమని అన్నారు

## సంక్రాంతి పండగకి ఊరు వెళ్తున్నారా... తస్మాత్ జాగ్రత్త...

**– అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సంచారం ఇవ్వండి..**

**– పెద్దపల్లి ఎస్సై మహేందర్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



సంక్రాంతి పండుగకు ఊరు వెళ్తున్నారా.. ఇంట్లో డబ్బులు నగదు ఉంచి వెళ్తున్నారా అయితే తస్మాత్ జాగ్రత్త ఇలా వెళ్లే సమయంలో ఇంటిపక్క వాళ్ళని కానీ వాచ్మెన్ కానీ అలార్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్లో మీ వివరాలు తెలియజేస్తే గస్తీ పెట్రోలింగ్ ముమ్మరం చేస్తామని పెద్దపెల్లి ఎస్సై మహేందర్ అన్నారు. లేకపోతే మీరు ఊరి నుంచి తిరిగి వచ్చే లోపు మీ ఇల్లు గుల్ల కావడం ఖాయం అని హెచ్చరిస్తున్నారు పోలీసులు. సంక్రాంతి పండుగ సందర్భంగా పట్టణం నుండి సొంత ఊర్లకు వెళ్లే వాళ్ల ఇళ్లను టార్గెట్ గా చేసుకొని సంక్రాంతి దొంగలు ఇల్లు గుల్ల చేసే అవకాశం ఉంది కావున ఇంట్లోనే విలువైన వస్తువులు బ్యాంకు లాకర్ లోనైనా లేదంటే తమ వెంట తీసుకెళ్లాల్సిందిగా పోలీసులు సూచిస్తున్నారు. సంక్రాంతి నేపథ్యంలో దొంగతనాల నియంత్రణకు పోలీసు పరంగా అన్ని రకాలుగా నియంత్రణ చర్యలు చేపట్టామని dail- 100 గానీ S I పెద్దపల్లి సెల్. 87126 56506 సంప్రదించాలని తెలిపారు.

## వివేకానంద ఆశయ సాధన కోసం కృషి చేద్దాం.

**సూర్య, రాయికల్**



భారతీయ జనతా పార్టీ రాయికల్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద160 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి .రాయికల్ పట్టణంలోని వివేకానంద విగ్రహం కు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తల మాట్లాడుతూ యువతకు ఇచ్చిన సందేశాన్ని స్మరిస్తూ వివేకానందుడు యొక్క అడుగుజాడల్లో నడవాలని,నేటి యువత వ్యసనాలకు బానిసై వారి జీవితాలను వారే నాశనం చేసుకుంటున్నారని, మహనీయుల యొక్క సూచనలు ప్రతి పౌరుడు,ప్రతి యువకుడు పాటించి సన్మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. వివేకానందుడు స్ఫూర్తిగా తీసుకొని ముందుకెలదామని ఈసందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఇట్టి కార్యక్రమం లో పట్టణ అధ్యక్షుడు కల్లేడ ధర్మపురి, ప్రధాన కార్యదర్శి కుంబోజి రవి, ఉపాధ్యక్షులు కునార భూమేష్,సట్కర్ విటల్, కార్యదర్శి సామల్ల సతీష్,అల్లే నరసయ్య,బీసీ సెల్ అధ్యక్షుడు తోపారపు ఆశన్న,బూత్ అధ్యక్షులు శంకర్,కోశాధికారి తోకల శంకరయ్య,ఐటీ సెల్ కన్వీనర్ కట్కం కిషోర్, సుమన్,పిన్నం సెట్టి వినోద్, నాయకులు మల్లారెడ్డి,సామల్ల రాజేశం,నర్సయ్య,రామజిపెట్ గ్రామ శాఖ అధ్యక్షుడు నాగరాజు,కడకుంట్ల ప్రవీణ్ శివన్న,గోపి, వంశిధర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కూడారై ఉత్సవం

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం కుడారై ఉత్సవం ను పండితులు జగన్నానాచార్యులు,రఘునాథ ఆచార్యులు కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పాలతో చేసిన పాయసం ను నైవేద్యంగా స్టీల్ పాత్రలో నివేదించి భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బోడుగం మల్లారెడ్డి,సురకంటి నాగిరెడ్డి,అనుపురం చిన్న లింబాద్రిగౌడ్,కనపర్తి శ్రీనివాస్,నాయకులు సామాల వేణు,కంటే విష్ణు, కొమ్మల ఆదిరెడ్డి,మరి పెల్లి శ్రీనివాస్ గౌడ్,సాయ గౌడ్,వెలమల ప్రతాపరెడ్డి,రొట్టె శ్రీనివాస్,నేరెళ్ల లక్ష్మయ్య,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

**సూర్య సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని ప్రగతి పాఠశాలలో ముందస్తు సంక్రాంతి పండగ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో పాఠశాల ఆవరణలో రంగు రంగు ముగ్గులు వేయటం జరిగింది. అదే విధంగా బోగి మంటలు వేసి వాటి చుట్టు పిల్లలు ఆడి పాడారు. చిన్నారి పిల్లలకు ( నర్సరీ నుండి 2 వ తరగతి ) పిల్లల కి బోగి పళ్ళ స్నానం చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవ రెడ్డి, పాఠశాల ఇంచార్జీ రాము, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మున్సిపల్ లైసెన్సు తప్పనిసరి

**సూర్య, కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణలోని వ్యాపార సముదాయాల యజమానులకు తెలియజేయునది. మీ దుకాణాలకు సంబంధించి 2023–2024 ఆర్థిక సంవత్సరానికి ట్రేడ్ లైసెన్స్ ను రెన్యువల్ చేసుకోగలరు. కొత్తగా దుకాణాలు ఏర్పాటు చేసుకున్న వారు కొత్త ట్రేడ్ లైసెన్స్ కోసం మీ సేవా కేంద్రాలలో అప్లై చేయగలరు,ట్రేడ్ లైసెన్స్ తీసుకొని వారి పైన తెలంగాణ పురపాలక చట్టం 2019 ప్రకారం చట్టపరమైన చర్యలతో పాటు లైసెన్స్ తనిఖీ చేయడానికి వచ్చినప్పుడు 2023–2024 ఆర్థిక సంవత్సరం లైసెన్స్ లేనప్పుడు ఫైన్ ధించబడును. హాస్పిటల్స్, హెూటల్స్, కొబ్బరిబొండాల దుకాణాలు,రెస్టారెంట్,చికెన్ సెంటర్ వాళ్లు యూజర్ చార్జెస్( గార్బేజ్ కలెక్షన్ ఫీజు)ను పురపాలక సంఘం కార్యాలయంలో చెల్లించి రసీదు పొందగలరు.

## శ్రీవాణి కళాశాలలో సంక్రాంతి సంబరాలు

**సూర్య - సుల్తానాబాద్**



సంక్రాంతి పండుగ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని శ్రీవాణి కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థినిలు వివిధ రంగులతో ఆకర్షణీయమైన ముగ్గులు వేసారు. జరిగింది ఈ సందర్భంగా విచ్చేసిన శ్రీవాణి కళాశాల చైర్మన్ డాక్టర్ రేకులపల్లి విజయ మేడం మాట్లాడుతూ సంక్రాంతికి పిండి వంటకాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని, సంక్రాంతి పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. కళాశాల డైరెక్టర్ రేకులపల్లి సుష్మ మాట్లాడుతూ రంగవల్లులతో భోగిమంటలతో ఉత్సహంగా జరుపుకునే సంక్రాంతి ప్రతి ఒక్కరి కుటుంబాలలో సుఖ సంతోషాలు నింపాలని నిలవాలని తెలపడం జరిగింది. ఈ సందర్భంగా భోగిమంటల చుట్టూ విద్యార్థినీలు నృత్యాలు చేసి ఉల్లాసంగా గడిపారు. అనంతరం విద్యార్థినిలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక, ప్రిన్సిపల్స్ బండారి కమలాకర్ బాలసాని శ్రీనివాస్, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## యువ చైతన్యానికి దిక్సూచి స్వామి వివేకానంద

**సూర్య,రాయికల్**



మండలంలోని భూపతిపూర్, రామాజీపేట్ ఇటిక్యాల ఆలూరు మైతాపూర్ అల్లీపూర్ గ్రామాలలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు యువజన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. అనంతరం వివేకానంద సూక్తులు సందేశాలను స్మరించుకుంటూ, భారతదేశ సంస్కృతిని సంప్రదాయాన్ని ప్రపంచ దేశాలకు తెలియజేసిన మహెూన్నత వ్యక్తి వివేకానందుడు అనీ వక్తల్ను పేర్కొన్నారు. మహానుభావుడు చెప్పిన విధంగా దేశ రక్షణ యువత చేతిలో ఉందని,ప్రతి ఒక్కరూ దేశ సేవలో,దేశ రక్షణలో భాగ్యస్వాములు కావాలని కోరారు. యువ చైతన్యానికి దిక్సూచి వివేకానంంద సూక్తులేనని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్,ఉప సర్పంచ్ అన్నవెని వేణు,హరీష్ రావు,సింగిల్ విండో చైర్మన్ ముత్యం రెడ్డి, మాజీ సర్పంచులు వాసరి రవి, మోహన్,యూత్ అధ్యక్షులు నూకల గంగాధర్, కనికరపు రాజేష్,నాయకులు గుర్రం మహేందర్ గౌడ్,లక్ష్మినారాయణ, నేతుల తిరుపతి రమేష్,సురేష్,కోల రాజు,లక్ష్మీపతి,స్కూల్ చైర్మెన్లు రాజేంద్రప్రసాద్,వివేకానంద యూత్ సభ్యులు పాల్గొన్నారు.

### కేంద్ర ప్రభుత్వ పథకాలను అర్హులందరికీ చేరవేయాలన్నదే

# వికసిత్ సంకల్ప యాత్ర ఉద్దేశ్యం

## - కేంద్ర టెక్స్‌టైల్ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి, వికసిత్ సంకల్ప యాత్ర జిల్లా నోడల్ అధికారి అజయ్ గుప్తా

**సూర్య కోనరావుపేట**

అర్హులైన ప్రతి ఒక్కరికి కేంద్ర ప్రభుత్వ పథకాలు చేరవేయడమే 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ఉద్దేశ్యమని కేంద్ర టెక్స్ టైల్ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి, వికసిత్ సంకల్ప యాత్ర జిల్లా నోడల్ అధికారి అజయ్ గుప్తా అన్నారు. శుక్రవారం కోనారావుపేట మండలంలోని మల్కపేట ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ..ప్రతి పథకాన్నీ అర్హతే ప్రామాణికంగా, వివక్షకు తావు లేకుండా సంతృప్త స్థాయిలో అందిస్తోందనీ జిల్లాలోని అర్హులందరూ ప్రభుత్వ పథకాల ఫలాలను పొందాలన్నారు. వికసిత్ సంకల్ప యాత్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల కారణంగా ఎంతమందికి ప్రయోజనం కలిగింది, ఇంకా ఎంత మంది అర్హులు ఉన్నారో తెలుసుకోవడమే ఈ యాత్ర ముఖ్యోద్దేశమన్నారు. జిల్లాలోని మారుమూల ప్రాంతాల చిట్ట చివరి లబ్ధిదారుడికి కేంద్రం అమలు చేస్తున్న పథకాల లబ్ధి చేరేలా అధికారులు కృషి చేయాలన్నారు. వ్యవసాయంలో నానో టెక్నాలజీ కి పెద్ద పీట వేయలన్నారు. నానో యూరియా తో పంట దిగుబడి పెరగడమే కాకుండా, భూమి, వాతావరణం కాలుష్యం కాకుండా చూడవచ్చున్నారు. డ్రోన్ ఆధారిత పిచికారీ తో తక్కువ సమయంలో వేగంగా పంట చీడలను అరికట్టవచ్చునని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సమర్థ్ కార్యక్రమం ద్వారా టైలరింగ్, జుకి, ఎంబ్రాయిడరీ , స్టిచింగ్ లో మహిళలకు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ ఇస్తుందన్నారు. ఉపాధి మార్గాలను చూపుతుందని అన్నారు. ఆసక్తి గల మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దేశంలోని ప్రతి కుటుంబం అభివృద్ధి చెందితేనే దేశ అభివృద్ధి చెందుతుందన్నారు. జిల్లాలో వికసిత్ సంకల్ప భారత యాత్రలో భాగంగా ప్రధానమంత్రి ఉజ్వల పథకం కింద కొత్తగా రిజిస్టర్ చేసుకున్న 700 మంది లబ్ధిదారులకు వచ్చే రెండు రోజుల్లో సిలిండర్లు ,రెగ్యులేటర్లు అందించాలని ఆయన పౌర సరఫరాల అధికారులకు సూచించారు. అనంతరం పథకాలను మరింత ప్రభావంతంగా అమలు చేసేందుకు ఇప్పటికే లబ్ధి పొందిన వారి నుంచి కొన్ని సూచనలు, సలహాలు సేకరించారు. ఈ సంక్షేమ పథకాల గురించి ప్రజలు ఏమనుకుంటున్నారో వారిని అడిగి తెలుసుకో న్నారు. లబ్దిదారుల అభిప్రాయాలను, సలహాలు, సూచనలు స్వీకరించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థిక స్వావలంబన పొందిన లబ్ధిదారులను ఆయన శాలువా తో సన్మానించారు.





**- డ్రోన్ తో పిచికారి కార్యక్రమం తిలకింత**

రైతులకు డ్రోన్ సాయంతో వ్యవసాయం ఎలా చేయాలో తెలిపే ప్రదర్శనను ఆయన తిలకించారు. డ్రోన్ టెక్నాలజీ లాంటి సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించడమే కాకుండా దగ్గర నుంచి డ్రోన్‌తో ఎరువులు చల్లి నిర్వాహకులు చూపించారు. ప్రదర్శనను తిలకించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.... రైతులకు డ్రోన్ ఆధారిత పిచికారి తో అన్ని విధాలుగా మేలు జరుగుతుందన్నారు. ప్రదర్శనలో ఉంచిన డ్రోన్ 10 లీటర్ల ద్రావణం ను మోసుకెల్లి 5 నిమిషాలలో ఒక ఎకరం పిచికారి చేయగలదు. వరి, మిర్చి, పత్తి తదితర పంటలే కాకుండా ఎత్తుగా పెరిగే నిమ్మ, మామిడి తోటల లో పిచికారీ చేయవచ్చు. ఈ డ్రోన్ వ్యయం రూ. 6 లక్షలు కాగా సింహ భాగం బ్యాంకుల నుంచి తక్కువ వడ్డీతో రుణ సదుపాయం కూడా బ్యాంకులు అందిస్తాయి. అద్దె కు తీసుకుంటే.. ఒక్కో ఎకరాకు 500 వందల వరకూ చార్జీ చేస్తారు. అంతకుముందు కేంద్ర టెక్స్టైల్ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి, వికసిత్ సంకల్ప యాత్ర జిల్లా నోడల్ అధికారి అజయ్ గుప్తా ప్రభుత్వ పాఠశాలలో వివిధ ప్రభుత్వ శాఖలు ప్రకృతి వ్యవసాయ సాగులో పండించిన పంటల ఉత్పత్తులతో ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను, కూరగాయలతో వేసిన ముగ్గులు, అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహార స్టాల్స్‌ను, వంట గ్యాస్, టెక్స్టైల్, మత్స్య అభివృద్ధి నీ తెలిపే స్టాల్స్‌ను సందర్శించారు. ఆయిల్ ఫామ్ , నానో యూరియా స్ప్రే, ప్రధానమంత్రి ఉజ్వల పథకం, అయుష్మాన్ , ఉపాధి హామీ పథకం, వాటర్ షెడ్, ఆర్గానిక్ ఫామ్, సమర్థ శిక్షణ, ఐసీడీఎస్ పోషణ పథకాల లబ్దిదారులు తమ అనుభవాలను కార్యక్రమంలో ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ గౌతంరెడ్డి, డిఆర్డీవో నక్క శ్రీనివాస్, టెక్స్ టైల్ ఎడి సాగర్, జిల్లా పౌర సరఫరాల అధికారి జితేందర్ రెడ్డి, మిషన్ భగీరథ ఈఈ జానకి, డిడబ్ల్యుఓ లక్ష్మిరాజం, డిపిఆర్ఓ మామిండ్ల దశరథం, జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లిఖార్జున్, జిల్లా క్రీడలయువజనఅధికారి అజ్మీరా రాందాస్ ,ఎంపిడిఓ రామకృష్ణ, మండల వ్యవసాయ అధికారి వెంకట్రామమ్మ, స్థానిక సర్పంచ్ అరె లత మహేందర్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి శానిటరీ ఇన్స్పెక్టర్ మృతి

**సూర్య సెంటినరీ కాలనీ**

సెంటినర్ కాలనీ కి చెందిన సానిటరీ ఇన్స్పెక్టర్ బి.ఎస్.ఆర్ ఆంజనేయులు శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఆర్జీ-3 డివిజన్ సివిల్ విభాగంలో ఆయన పనిచేస్తున్నాడు. సీటు-191 క్వాటర్ లో నివాసం ఉండే ఇతను గత కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురయ్యాడు. ఈ క్రమంలో గోదావరిఖని సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈయన భార్య బోడ పద్మ రత్నాపూర్ వార్డు సభ్యురాలు. ఈయన అంత్యక్రియలు కోదాడ ప్రాంతంలోని ఆయన స్వగ్రామంలో నిర్వహించారు. కరోనా సమయంలో కాలనీలో ఈయన ఎన్నో సేవలు అందించారు. ఈయన మృతి పట్ల ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు, ఎస్ఓటు జీఎం గుంజపడుగు రఘుపతి, సివిల్ డీజీఎం పివిఎన్ పద్మరాజు, స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు, ఉపసర్పంచ్ దుబ్బాక సత్య రెడ్డి,ఎంపీటీసీ ధర్మల రాజ సంపత్,స్థానిక యూనియన్ నాయకులు మిర్యాల రాజీరెడ్డి, నాగేల్లి సాంబయ్య, బత్తుల రమేష్, అల్లే%శీ%కి. రామారావు, ఎండీ. రహీముద్దీన్, డివైపీఎం ముప్పిడి రవీందర్ రెడ్డి సివిల్ సూపర్వైజర్లు బెల్లం శ్రీనివాస్,ఎండీ. యాకుబ్ పాషా,అశోక్, సివిల్ కాంట్రాక్టర్ మాటేటి మధునయ్య తదితరులు సంతాపం వెలబుచ్చారు.

## జనవరి 18న జాబ్ మేళా

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు జనవరి 18న గురువారం జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో పెద్దపల్లి ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ ఐటిఐ వద్ద ఉదయం 11 గంటలకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు శుక్రవారం తెలిపారు. ఆసక్తి, అర్హత గల 18 నుండి 45 సంవత్సరాల వయస్సు గల పదవ తరగతి ఆ పైన మార్కెటింగ్ లో ఎం.బి. ఏ., హెచ్.ఆర్.మేనేజ్మెంట్, బి.ఎస్సీ అగ్రికల్చర్, డిగ్రీ, డిప్లొమా విద్యార్హతలు కలిగిన యువతీ, యువకులు జాబ్ మేళాకునేరుగా అన్ని సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో రావాలని ఎంపికైన వారు హైదరాబాదులోని కృషి విజ్ఞాన ఫర్టిలైజర్స్ కంపెనీలో పెద్దపల్లి జిల్లా పరిధిలో పని చేయాల్సి ఉంటుందని, నెలకు వేతనం ఉద్యోగ స్థాయిని బట్టి ఇవ్వబడు తుందని, ఇతర వివరాలకు 8985336947, 9502642441 లలో సంప్రదించాలని తెలిపారు.

## వైభవంగా గోదాదేవి రంగనాయక స్వామి కళ్యాణం

**సూర్య-పెద్దపల్లి రూరల్**

మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ప్రతి ఏటా ధనుర్మాసంలో చెన్నకేశ్వర ఆలయంలో జరిగే శ్రీ గోదాదేవి రంగనాయక స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం చెరుకు మహేందర్ రెడ్డి పద్మజ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించే గోదాదేవి కల్యాణం వేదపండితులు కృష్ణమాచారి , ఉపేందర్ ల మంత్రోచ్చారణల మధ్య అత్యంత కన్నుల పండుగ జరిగింది. ఈ సందర్భంగా మహిళలు సామూహిక కుంకుమ పూజ లో పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో లో మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పారమితలో విజ్ కిడ్ టాలెంట్ అవార్డు టెస్ట్

**సూర్య కరీంనగర్ రూరల్**

స్థానిక పద్మ నగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఈనెల 21 ఉదయం 10 నుండి 11:30 గంటల వరకు విజ్ కిడ్ టాలెంట్ రివార్డు టెస్ట్ నిర్వహిస్తున్నట్లు పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్. ఇ. ప్రసాదరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో సమగ్ర అభివృద్ధిని , నేర్చుకోవాలనే ఆసక్తిని ఆరోగ్యకరమైన పోటీ స్ఫూర్తిని పెంపొందించడంలో గణనీయంగా దోహదపడతాయని తెలిపారు, విద్యార్థులలో గణితం సైన్స్ ప్రతిభను వెలికి తీసే సదుద్దేశంతో ఈ పరీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మొదటి ఇద్దరు విద్యార్థుల చొప్పున, 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు గల విద్యార్థులకు 2 లక్షల పారితోషికం ఇవ్వబడుతుందని పేర్కొన్నారు. మరింత సమాచారం కోసం 8106292424 నెంబర్ కు కాల్ చేసి సంప్రదించవచ్చని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ పరీక్షలో రాష్ట్రంలోని అన్నీ పాఠశాలల విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా పూర్తి ఉచితంగా పాల్గొనవచ్చని తెలిపారు. రిజిస్ట్రేషన్ మరిన్ని వివరాల కోసం, ఇవ్వబడిన క్యూఆర్ కోడ్‌ని స్కాన్ చేయగలరని తెలిపారు.

## ప్రాంగణ నియామకాల్లో ఎంపికైన శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

తిమ్మాపూర్ మండలం లో ఉన్న శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఎం.బీ.ఏ 2024 బ్యాచ్ నలుగురు విద్యార్థులు ఇటీవల నిర్వహించిన ఆన్లైన్ ప్రాంగణ నియామకాల్లో హెచ్.డి.ఎఫ్.సి లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ, హైదరాబాద్ కు ఎగ్జిక్యూటివ్ ట్రైనీ ఉద్యోగాలకు ఎంపికైనారని శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి తెలిపారు. విద్యార్థులు విజ్ఞానంతో పాటు సాధన నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్ ప్రదర్శించాలని సూచించారు. ఎంపికైన విద్యార్థులకు వార్షిక వేతనం 4.75 లక్షలు ఉంటుందని కంపెనీ ప్రతినిధి తెలియజేశారు. నియామక ప్రక్రియలో భాగంగా నిర్వహించిన ఆన్లైన్ మూల్యాంకన పరీక్ష, మౌఖిక పరీక్ష మరియు టెక్నికల్ ఇంటర్వ్యూ ఆధారంగా ప్రతిభ చూపిన నలుగురు విద్యార్థులను ఎగ్జిక్యూటివ్ ట్రైనీ గా ఎంపిక చేసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థులు హెచ్.డి.ఎఫ్.సి లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో ఉద్యోగ నియామకాలకు కట్టుబడి ఉండాలని, వారు చేస్తున్న ఉద్యోగానికి న్యాయం చేకూర్చాలని కోరారు. అంతేకాకుండా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మేనేజ్మెంట్ ప్రతి విషయంలో విద్యార్థిని విద్యార్థులకు సహకరిస్తూ ఉంటుందని అన్నారు. ఇట్టి సందర్భంగా ఎంపికైన విద్యార్థులను శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. వెంకటేశ్వర్లు శుభాకాంక్షలు తెలియజేశారు. సి.డి.సి ఇంఛార్జ్ టి.వినయ్, డిపార్ట్మెంట్ విభాగాధిపతులు, అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

## స్వామి వివేకానందకు నివాళులు అర్పించిన కంసాల శ్రీనివాస్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

స్వామి వివేకానంద జయంతి సందర్భంగా పూలమాలతో రాష్ట్ర ప్లానింగ్ కమిటీ చైర్మన్ టిఎవైఎస్, కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్ నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశం యొక్క అత్యంత ప్రసిద్ధ ఆధ్యాత్మిక నాయకులు, దేశ భక్తుడు, మాటలతో మంత్రముగ్ధులను చెయ్యగలిగే గొప్ప వక్త అని అన్నారు. బ్రతికింది కేవలం 39 సంవత్సరాలే కానీ మరొక 1000 సంవత్సరాలు గడిచిన కూడా చెరిగిపోని ముద్ర ను స్వామి వివేకానంద వేశారని తెలిపారు. వివేకానందుని జయంతిని జనవరి 12 నేషనల్ యూత్ రోజు గా భారతదేశ భావిస్తున్నదంటే యువకులలో ఎంతో స్ఫూర్తి నింపిన ఆ మహానుభావుని మరువకపోవడమే ననీ తెలిపారు.